




నేడు 'మే' డే సంబరాలు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి :ప్రపంచకార్మిక దినోవత్సం మే డే , నేడు, ఈ సంబరాలను పురస్కరించుకొని కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జయంతి కూడా కావడంతో నెల్లూరు నగరంతోపాటు, జిల్లాలోని అనేక చోట్ల ఎర్రజెండాలు రెపరెపలాడుతున్నాయి. నెల్లూరు నగరంలో నేటి సాయంత్రం 4 గంటలకు భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి స్థానిక కనకమహల్ సెంటర్‌లోని సుందరయ్య విగ్రహానికి సిపిఎం నేతలు, కార్మిక నాయకులు నివాళి అర్పిస్తారు. అనంతరం జిల్లా వ్యాపితంగా మజ్జిగ చలివేంద్రాలు, సహబంతి భోజనాలుతోపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు . స్థానిక ఎబిఎం గ్రౌండ్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై గాంధీబొమ్మ, విఆర్‌సి, మద్రాసు బస్టాండ్ ,ఆర్‌టిసి వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు పెద్దఎత్తున పాల్గొని మేడే ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు.


ముత్తుకూరు రోడ్డులో ఎర్ర తోరణాలు రెపరెపలాడుతున్న దృశ్యం

సిఎం సారూ.. సోమశిల మా రైతులు, ప్రజలు శ్వాస.. తాగునీరు, తాగునీటికి కీలకమైన ప్రాజెక్టు. ముఖ్యమంత్రిగా ఎన్‌టి రామారావు ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ఇప్పుడు నిర్లక్ష్యానికి గురవుతోంది.గత ప్రభుత్వంలో ఐదేళ్లు కనీసం ప్రాజెక్టు గేట్లు, రోప్స్ మరమ్మతులకు నోచుకోలేదు.. .ప్రాజెక్టుకు ఎంతో కీలకమైన ఆప్రాన్ ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది.. ఎనిమిది నెలల క్రితం ముఖ్యమంత్రిగా మీరు..., ఇరిగేషన్ శాఖ మంత్రి స్వయంగా వచ్చి హామీ ఇచ్చినా ఇప్పటికీ ఆపని ముందుకు సాగడం లేదు...సోమశిల ప్రాజెక్టుకు కేంద్రమైన ఆప్రాన్ నిర్మాణం, ఇతరుల కోసం రూ.100 కోట్లు నిధులు ఇస్తామని, రెండు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు..ఎనిమిది నెలలు గడిచి పోతున్నా ఇప్పటి వరకు కేవలం రూ.5.76 కోట్లు నిధులు మాత్రమే ఖర్చు చేశారు.. సోమశిల ప్రాజెక్టు గేట్లు, రోప్స్, ఆప్రాన్ మొత్తం దెబ్బతిన్నాయి. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సోమశిల ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. ఆగస్టు 18న సోమశిల వచ్చి మాటిచ్చారు. ఇప్పటికి పూర్తి కాలేదు. . రెండో పంటకు మే 5 నుంచి నీరు విడుదల చేయడానికి ఐఎబి తీర్మానించింది..మా సోమశిలను కాపాడడానికి సహకరించండి .

సిఎం సారూ..'సోమశిల' చూడండయ్యా..!


- నిధుల రాక..నిర్లక్ష్యంగా
- 8 నెలల నుంచి ఆప్రాన్ నత్తనడక
- మే5 సోమశిల నీరు విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లాకు సోమశిల, కండలేరు ప్రాజెక్టులు జిల్లాకు వరం. జిల్లా రైతాంగం సాగునీటి , ప్రజల తాగునీటి సమస్యలు తీరుతున్నాయి. ప్రస్తుతం సోమశిల 78 టిఎంసిల కండలేరులో 68 టిఎంసిలు సామర్థ్యంతో ఉంది.. ప్రతేడాది సెప్టెంబర్, అక్టోబర్‌లలో భారీ వర్షాలు, వరదులొస్తాయి. సోమశిలకు 12 గేట్లు ఉన్నాయి. భారీగా వర్షాలు వచ్చినప్పుడు అన్ని గేట్లు తీసి పెన్నాకు నీరు విడుదల చేస్తున్నారు.. 2022లో ఏకంగా ఐదు లక్షల క్యూసెక్కులు నీరు సోమశిల నుండి కిందకు విడుదల చేశారు. ఈ సమయంలో ప్రాజెక్టుకు ముందుబాగంలో ఆప్రాన్ పూర్తిగా దెబ్బతింది. పెన్నా పరివాహక ప్రాంతాల్లో వరద నీరు వచ్చి భారీగా నష్టపోయారు. అటు తరువాత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆప్రాన్ నిర్మాణానికి రూ. 98 కోట్లతో టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లు సుమారు రూ.22 కోట్లు విలువైన పనులు చేశారు. ప్రాజెక్టు ముందు బాగాన సిమెంట్, కమ్మితో కొంత పనులు చేశారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టరు పనులు సగంలోనే నిలిపేసి వెళ్లిపోయారు. ప్రాజెక్టు బలంగా ఉండాలంటే కీలకమైనది ఆప్రాన్. డ్యామ్ ముందుభాగాన బలంగా నిర్మాణం చేస్తారు. ఇనుము, కాంక్రీట్ తో నిర్మాణం చేస్తారు. గేట్లు ద్వార నీరు కిందకు వదిలినప్పుడు ఇసుక, మట్టి కొట్టుకుపోకుండా ఆప్రాన్ నిర్మాణం నిలుపుదల చేస్తుంది. ఇదే ఇప్పుడు ప్రమాదంగా మారింది. దీనిని పూర్తిగా నిర్మాణం చేయకపోతే ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిల్లాకు చెందిన నాయకులు సోమశిల ప్రాజెక్టు పరిస్థితిని వివరించడానికి మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలతో జూలై 13న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు సందర్శించారు. ఆప్రాన్ నిర్మాణం, తుప్పుపట్టిన గేట్లు, రోప్‌లు చూసి చలించిపోయారు. వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని, వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గేట్లు మరమ్మతులకు రూ. 2.5 కోట్లు, ఆప్రాన్‌కు రూ.80 కోట్లు, కండలేరు


సోమశిల ప్రాజెక్టు..

ప్రాజెక్టుకు రూ. 16 కోట్లు అవసరం ఉందని చెప్పారు. ఆగస్టు 18న సోమశిల గ్రామంలో ముఖ్యమంత్రిగా మీరు ప్రజావేదిక నిర్వహించారు. అక్టోబర్‌లోపు ఆప్రాన్ పూర్తి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇప్పటికి ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. మీరు మనస్సు పెడితే సోమశిలకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ఆత్మకూరుకు వస్తున్న మీరు అక్కడే ఉన్న సోమశిల ప్రాజెక్టు నిధులిచ్చి , పూర్తి చేయండయ్యా.


సిఎం చంద్రబాబునాయుడు

మా రైతు గోడు వినండయ్యా..!

సోమశిల ప్రాజెక్టు జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు ప్రత్యేక కేంద్రం. కాంగ్రెస్‌పార్టీ శంకుస్థాపన చేసింది. ఎన్‌టి రామారావు దీనిని ప్రారంభించారు. కండలేరు ప్రాజెక్టు ఏర్పాటు సాగింది. సోమశిల ప్రాజెక్టుకు 12 గేట్లు ఉన్నాయి. వీటికి నిత్యం గ్రీస్ పూయడంతోపాటు, మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ఒక్క రూపాయి గేట్లు మరమ్మతుల కోసం ఇవ్వలేదు.. ఈ నేపథ్యంలో అనేక చోట్ల గేట్లు తుప్పుపట్టి , ఇసుప రోప్స్ దెబ్బతిన్నాయి. అప్పడప్పుడు గ్రీస్ వినియోగించి గేట్లు తీయాలి. నెలలు, సంవత్సరాలు ఆ పని చేయగలేదు. దీంతో ప్రాజెక్టులోని అనేక గేట్లు రోప్స్‌కు తుప్పు పట్టింది. . వెంటనే మరమ్మతులు చేసి, అప్రాన్ నిర్మాణంతోపాటు, గేట్లు, రోప్స్ మరమ్మతులు చేయాల్సి ఉంది. లేదంటే పెను ప్రమాదమేనని నిపుణలు హెచ్చరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆప్రాన్ నిర్మాణం కోసం రూ.99 కోట్లతో టెండర్లు పిలిచారు. రూ.21 కోట్లు విలువైన పనులు చేశారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్‌లు వెళ్లిపోయారు. రూ.80 కోట్లు పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పనుల కోసం మీరు ముందుకొచ్చారు. ప్రజలందరి ముందు ఆగస్టు 18న సోమశిల ప్రజావేదికలో మాటిచ్చారు. యుద్ధపాత్రిపదిక పనులు చేస్తామని ప్రకటించారు. ఇప్పటి వరకు కేవలం రూ.5.76 కోట్లు పనులు మాత్రమే పూర్తి చేశారు. ఇటీవల బడ్జెట్‌లో ఆప్రాన్ నిదుల ప్రస్తావనే కనిపించలేదు. స్వయంగా మీరు ,ఆశాఖ మంత్రి హామీ ఇచ్చినా ఇప్పటికీ ఏమీ జరగలేదు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పనిచేస్తున్నారు. మీరు సహకరిస్తున్నారు. నెల్లూరు జిల్లాకు జీవనాడి సోమశిల విషయంలో నిర్లక్ష్యం వదిలి రైతులు గురించి ఆలోచించాలి. మే 5న సోమశిల నుంచి నీటిని విడుదల చేయాలని ఐఎబి తీర్మానించింది. ప్రాజెక్టును ఇలాగే వదిలేస్తే సోమశిల ఉనికికే ప్రమాదం వచ్చేలా ఉంది. ఒక్కసారి సోమశిల ప్రాజెక్టు వైపు చూడండయ్య ..

ఘోర రోడ్డు ప్రమాదం

- ఐదుగురు మెడికో విద్యార్థులు మృతి
- ధ్వంసమైన గృహం,
- ఇంటి యజమాని మృతి


ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

ప్రజాశక్తి-కోవూరు

బాంబే హైవే ఎన్.హెచ్ 65 నెల్లూరు జిల్లా కోవూరు మండలం, పోతిరెడ్డి పాలెం వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఐదుగురు మెడికల్ విద్యార్థులు, ఇంటి యజమాని మృతిచెందారు. పోలీసుల సమాచారం మేరకు..నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంలో ఓ స్నేహితుడి అక్క ఫంక్షన్‌కు వెళ్లి నెల్లూరుకు వస్తున్నారు. పోతిరెడ్డిపాళెం హైవేపై అతివేగంగా కారు వస్తోంది. కారును అదుపు చేయలేక చిన్నమట్టి గుంతపై ఎక్కి ఇంట్లోకి దూసుకెళ్లింది. దీంతో ఇంట్లో నిద్రిస్తున్న యజమాని నిడిగుంట రమణయ్య (60)పై కారు దూసుకెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కారులోని ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి.

వెంటనే అక్కడున్న స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. వెంటనే 108 అక్కడికి చేరుకుంది. క్షతగాత్రులను నారాయణ, రామచంద్రారెడ్డి, జిజిహెచ్ హాస్పిటల్స్ తరలించారు. చికిత్స పొందుతూ ఐదుగురు వైద్య విద్యార్థులు సైతం ప్రాణాలు కోల్పోయారు.

మృతుల వివరాలు..నెల్లూరు జిల్లా సంగం మండలం, సిద్ధీపురంకు చెందిన జీవన్(22)ఒంగోలుకు చెందిన విఘ్నేష్(22) అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన నరేశ్(22) తిరుపతికి చెందిన అభిసాయి(22)అనంతపురంకు చెందిన అభిషేక్ రాజు(22)గా గుర్తించారు. మరో విద్యార్థి మౌనిత్ రెడ్డి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. వీరంతా నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాలలో మెడిసిన్ సెకండ్ ఇయర్ చదువుతున్నట్లు సమాచారం. సంఘటన స్థలానికి అడిషనల్ ఎస్‌పి సౌజన్య, ఆర్‌డిఒ అనూష, రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు, తహశీల్దార్ నిర్మలానంద బాబా, కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పజెబుతామని తెలిపారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం జరిగింది.కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ బుధవారం పరీక్ష విజయవంతము గా నిర్వహించారు.ప్రవేశ పరీక్షకు 351 మంది అభ్యర్థులకు గాను 288 (బాలురు: 169, బాలికలు: 119) హాజరైయారని కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ షేక్. రియాజుద్దీన్ తెలిపారు.

రూ.379 కోట్లతో జెడ్‌పి బడ్జెట్..!

ప్రొటోకాల్‌పై ఛైర్మన్ సీరియస్ - మంత్రులు, ఎంఎల్‌ఎ, అధికారులు గైర్హాజరు



జెడ్‌పి సమావేశంలోమాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు జిల్లా పరిషత్ 2025-26నకు రూ.379 కోట్లతో బడ్జెట్ ఆమోదంకు సమావేశం ఆమోదం తెలిపింది. బుధవారం జెడ్‌పి ఛైర్మన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు గతంలో ఒకసారి వాయిదా పడిన ఈ సమావేశం జరిగినా మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఉన్నతాధికారులు గైర్హాజరయ్యారు. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు గురువారం ఆత్మకూరు రానుండడంతో మంత్రులు, ఎంఎల్‌ఎలు, అధికారులురాలేదు. జెడ్‌పి నిధులతో జరుగుతున్న పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలకు జెడ్‌పి ఛైర్మన్, జెడ్‌పిటిసిలకు ఆహ్వానం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాల్లో మంచినీటి కొరతలేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కోరారు. శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కావలి శాసన సభ్యులు కృష్ణా రెడ్డి, డి ఆర్‌ఒ ఉదయభాస్కర్, జెడ్‌పి సిఇఒ విద్యారమ పాల్గొన్నారు. ఆనం అరుణమ్మ మాట్లాడుతూ వేసవి లో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు, కావలి కాలువ మరమ్మతు పనులు, చింతారెడ్డి పాలెం వద్ద అండర్ పాస్ నిర్మాణం, జల్ జీవన్ మిషన్ పనులు, జెడ్‌పి గ్రాంట్ నిధులతో చేసే అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు జెడ్‌పి ఛైర్ పర్సన్, జెడ్పిటిసి సభ్యులను ఆహ్వానించకపోవడం, పెండింగ్ లో ఉన్న జెడ్పిటిసి సభ్యుల గౌరవ వేతనం వంటి సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించేవిధంగా అన్ని శాఖల అధికారులకు తెలియజేస్తామని డి ఆర్ ఒ తెలిపారు. ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జెడ్పిటిసి సభ్యుల గౌరవ వేతనం గురించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తామని జెడ్‌పి సి ఇ ఒ తెలిపారు. గత సమావేశం లో తాము అడిగిన ప్రశ్నలకు స్పందించి తీసుకున్న చర్యల వివరాలను ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలుసుకున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలను వివిధ అంశాల వారీగా వివరిస్తూ గత సంవత్సర సవరించిన ఆదాయ వ్యయాలు, 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలను డిప్యూటీ సిఇఒ మోహన్ రావు సభ వివరించారు. . 2025-26 సంవత్సరానికి గాను ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ బడ్జెట్ 379,80, 03, 800 రూపాయల అంచనా తో ఆమోదించినట్లుగా తెలిపారు. జిల్లా పరిషత్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ విభాగం ఆదాయ వ్యయాలను కలుపుకొని తయారు చేసినట్లుగా వివరించారు. 2024-25 సంవత్సరానికి సవరించిన అంచనాలు ప్రకారం రూ.354 కోట్లు ఆదాయం గాను, రూ.343 కోట్లు వ్యయం గాను, 2025 - 26 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు రూ.379 కోట్లుగా, వ్యయం రూ.368 కోట్లుగా తయారుచేసి, రూ.10 కోట్లు మిగులు బడ్జెట్ తో అంచనాలు తయారు చేసినట్లుగా వివరించారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు : తమకు జీతాలు ఇవ్వాలి అంటూ కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ప్రభుత్వాని సూటిగా ప్రశ్నిస్తున్నారు. మాకు జీతాలు ఇచ్చేవరకు మా పోరాటం ఆపమని ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం ధర్నాకు దిగారు. పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి మాకు జీతాలు ఇవ్వడం లేదని, 3 ఏళ్ల 7 నెలలు పి ఎఫ్ వేయలేదన్నారు. అడిగితే పనిలోనుండి తీసేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను మనుషులుగా కూడా గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. సూపర్వైజర్ సైతం కాంట్రాక్టర్‌కు మద్దతు పలుకుతూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. కార్యక్రమంలో ఎఐటియూసి ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు, సిపిఐ నియోజకవర్గా కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి వై ఆనంద్ మోహన్, అధ్యక్షులు కె మురళి, ప్రభుత్వ వైద్యశాల పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడే వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : మే1న ఉదయం 7 గంటల నుంచి కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు జరుగుతాయని కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్ఎ గౌస్ తెలిపారు. కార్మికులు, సిపిఎం కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని అయన కోరారు. ఉదయం ఏడు గంటలకు ఉప్పు చెరువు ,సుంద రయ్య నగర్‌లోఉన్న సిపిఎం జెండాలు ఆవిష్కరించుకొని కోటారెడ్డి హాస్పటల్ వద్ద ఉన్న ఆటో యూనియన్ జండా వద్దకు అందరు రావాని కోరారు. అక్కడ నుండి ప్రదర్శనగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ ,ఎన్టీఆర్ బొమ్మ , సిపిఎం ఆఫీస్ మీదగా ఆర్టీసీ డిపో, కోవూరు రోడ్ లో ఉన్న ఆటో స్టాండ్ వద్ద కార్యక్రమం ముగుస్తుందన్నారు.

జగన్‌ను కలిసిన కౌలు రైతులు

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం అనేకమంది కౌలు రైతులు తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఉలవపాడు మండలం శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం భూములను బహిరంగ కౌలు వేలం పాటకు డిపాజిట్ చెల్లించి టోకెన్ తీసుకుని హాజరైన 30 మంది రైతులను వేలంపాటలో పాల్గొననివ్వకుండా దౌర్జన్యంగా వ్యవహరించిన ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పై తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చిన కౌలు రైతులలో వెంకట్రామిరెడ్డి, రాఘవరెడ్డి,సిహెచ్.వి.రామిరెడ్డి, ఎం మహేందర్, కె.వి నర్సారెడ్డి, కె కష్ణారెడ్డి, ఏం రఘురామిరెడ్డి, శివారెడ్డి,కష్ణారెడ్డి ఉన్నారు.



ఆత్మకూరు రూపురేఖలు మారుతాయ్..

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనతో ఆత్మకూరు నియోజకవర్గ భవిష్యత్తు, రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో సిఎం ఆత్మకూరు పర్యటనపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండోసారి ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటనకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొదటిసారి ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల నిమిత్తం సోమశిల పర్యటనకు వచ్చారని, నేడు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఆత్మకూరు నుంచే శ్రీకారం చుట్టడం ఆత్మకూరుకు గర్వకారణమన్నారు. నారంపేట వద్ద ఏపిఐఐసి ఆధ్వర్యంలో 173 ఎకరాల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులో రోడ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి భూమిని అభివృద్ధి చేశామని, సిఎం ఈ ప్రాంతాన్ని సందర్శించి ఎంఎస్ఎం ఈ పార్క్ పైలాన్ ఆవిష్కరించి ప్రారంభిస్తారని, ఇక్కడి నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామిక వాడలను సిఎం వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తారని మంత్రి చెప్పారు.


మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

గురువారం ఉదయం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 కు ఆత్మకూరు లోని బాలికల గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు సిఎం చేరుకుంటారని, అక్కడ ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారని చెప్పారు. అనంతరం 11:50 కు నెల్లూరుపాలెం కు చేరుకుని ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, గిరిజనుల సమస్యలు తెలుసుకుంటారన్నారు. 12:10 నుండి 12:30 వరకు నెల్లూరుపాలెం గ్రామం లోని బిల్డింగ్ వర్కర్స్ తో ముఖాముఖిగా మాట్లాడతారన్నారు. అనంతరం 12:35 కు నారంపేట ఏపిఐఐసికు చేరుకుని ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం 1:30 నుండి 3:00 వరకు ప్రజావేదికలో స్థానికులతో ముఖాముఖిలో పాల్గొంటారన్నారు. అనంతరం 3:05 కు టిడ్కోగ్రౌండ్ కు చేరుకుని 4:35 వరకు పార్టీ క్యాడర్ తో మాట్లాడిన అనంతరం 4:40 కు హెలిప్యాడ్ కు చేరుకుని 5:45 కు ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని ముఖ్యమంత్రి పర్యటన వివరాలను మంత్రి వెల్లడించారు.

సింహాచలం సంఘటనపై 'ఆనం' దిగ్భ్రాంతి

సింహాచలం ఘటనపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా, ఈ సంఘటన జరిగిందని, ఇది దురదృష్టమని ఆయన అన్నారు. బుధవారం నగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సింహాచలం వరాహ నర్సింహ స్వామి చందనోత్సవంలో నిజరూప దర్శనం ఒక్కరోజు మాత్రమే ఉంటుందన్నారు. స్వామి వారి చందనోత్సవం 365 రోజులు జరిగుతుందని తెలిపారు. ఆలయ నియమ నిబంధనల ప్రకారం అనువంశిక ధర్మ కర్త పూసపాటి అశోక్ గజపతి రాజు పూజలు చేశారన్నారు. భారీ వర్షం వల్ల కొండలనుంచి వచ్చిన జలపాతం ఆలయ మాడవీధుల గోడలను తాకడం వల్ల ఈ సంఘటన జరిగిందని తెలిపారు. దురదృష్టం అనుకోని విధంగా ప్రకృతి వైపరీత్యం వల్ల ఇది జరిగిందని, ప్రమాదం లో 8 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. దుర్ఘటనలో ఇప్పటికి ముగ్గురుని గుర్తించామని, చనిపోయిన వారికి ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు, దేవాదాయ శాఖ నుంచి రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని తెలిపారు.

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే స్వచ్ఛ మున్సి పాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలో రైతు బజార్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 13.28 లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి బుధవారం కందుకూరు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజా సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాన్ని చేపడుతున్నామని ఎంఎల్‌ఎ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా వ్యాపించే అంటు వ్యాధులను నివారించడానికి, పట్టణ ప్రగతిలో భాగంగా టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఎల్‌ఎ తెలిపారు.తొలుత పబ్లిక్ టాయిలెట్స్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుకి కాంట్రాక్టర్ పూల బొకేతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రైతు బజార్ ప్రాంతాన్ని సందర్శించి పరిశుభ్రత పరిశీలించారు.. రైతు బజార్ లోని బోర్డుపై ఉన్న కూరగాయల ధరలను పరిశీలించి, ప్రజల వద్దకు వెళ్లి ధరలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ కే అనూషా, టిడిపి నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు,పబ్బిశెట్టి వరదరాజ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, బిజెపి నాయకులు వరప్రసాద్, జొన్నాదుల రాఘవులు రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ నజీర్, అత్తంటి శ్రీహరి నాయుడు, వడ్డెళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, రావూరి రామకోటయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, పొడపాటి నాగేశ్వరరావు,ముచ్చు వేణు, చదలవాడ ఇమ్మానియేల్, చేవూరు రమేష్,చనమాల శ్రీధర్, షేక్ మూసా, పులి నాగరాజు, తలతోటి మస్తాన్ ఉన్నారు.



పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

సమస్యను వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వివరించిన 'బుర్రా'



ప్రజాశక్తి-కందుకూరు

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అత్యధికంగా కందుకూరు డివిజన్లో పొగాకు పంటను సాగు చేసే రైతులు ఉన్నారని ఈ సంవత్సరం కూడా వేలాది ఎకరాలు రైతులు పొగాకు సాగు చేశారని అయితే సరైన గిట్టుబాటు ధర రాక రైతుల తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఉందన్నారు. దీనిపై ఇప్పటికే రైతుల్లో ఆందోళన నెలకొని ఉన్నందువలన తమరు ఉన్నత స్థాయి అధికారుల దష్టికి తీసుకెళ్లి రైతుకు గిట్టుబాటు ధర కల్పించే దానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ రాష్ట్రంలో రైతులు సంతోషంగా లేరన్నారు. ప్రతి పంటకు గిటుబాటు ధర రాక ఆందోళన చెందుతున్నారన్నారు. అగమ్య గోచరంగా ఉన్నందున పరిష్కారానికి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆందోళనకు సిద్ధమవుతానని తెలిపారు.

జగన్మోహన్‌రెడ్డిని కలిసిన 'బుర్రా'

తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని బుధవారం మాజీ శాసన సభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కందుకూరు పార్టీ విషయం జగన్ బుర్రాను అడిగి తెలుసుకున్నారు.

3న బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక. కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మే 3న మధ్యాహ్నం.3 గంటలకు ఎంపిక జరుగుతుందని బ్యాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ తొట్టెంపూడి సుబ్బారావు తెలిపారు. ఎంపికైన వారు .15-5-2025 నుండి.18-5-2025 వరకు. చిత్తూరులో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఛాంపియన్ షిప్ లో. పాల్గొంటారని అసోసియేషన్. ఛైర్మన్. ప్రెసిడెంట్. డాక్టర్. కంచర్ల రామయ్య , రవీంద్ర. ప్రకాశం జిల్లా. బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ. తొట్టెంపూడి సుబ్బారావు. తెలిపారు.వివరాలకు 9866126955-9440784735-984929839 సంప్రదించాలన్నారు.

నక్షత్ర గ్రాండ్ హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్డులో వలేటివారిపాలెం మండలం, నలదలపూరు గ్రామానికి చెందిన మన్నం కష్ణ ఆహ్వానం మేరకు నక్షత్ర గ్రాండ్ హోటల్‌ను బుధవారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి నిర్వాహకులు మనం కష్ణ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, వడ్లమూడి సురేష్ ,గుర్రం మాల్యాద్రి,చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, రావూరి రామకోటయ్య, చుండూరి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి వరదరాజ, కొమ్మి వెంకట ప్రవీణ్ ,మాదాల అశోక్ ఉన్నారు.


హోటల్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ శివారులో కొత్తగా నిర్మించిన చుట్టుగుంట బైపాస్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించారు. కొత్తగా నిర్మించిన జాతీయ రహదారి బైపాస్ పై కందుకూరు వైపు వస్తున్న మోటార్ బైక్ ను ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో బైక్,కార్ రెండు అదుపుతప్పి బైపాస్ కింద ఉన్న కాలువలో పడ్డాయి.దీంతో బైక్ పై ఉన్న ఒక కందుకూరు అజ్మల్ హుసెన్ ఆసుపత్రి వద్ద నివాసం ఉండే గోతాల వ్యాపారి సామి వెంకట రమణయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మతి చెందిదాడు. కాలువలో పడ్డ వెంకటరమణయ్యను కాపాడేందుకు అటువైపు వెళుత్తున్న వారు ప్రయత్నించారు. కాలువలో పడిన రమణయ్యకు తీవ్రగాయాలు కావడంతో అక్కడ్కిడే మరణించారు.కారులో ప్రయాణిస్తున్న వలేటివారిపాలెంకు చెందిన కట్టా పుష్పాకి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలతో వున్న పుష్పాని హుటావుటిన ఆసుపత్రిలో చేర్చి వైద్య సేవలందించానా ఫలితంలేకుండా పోయింది. కట్టా పుష్పా(55) చనిపోయింది.కందుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సిఎం పర్యటనతో 'ఆత్మకూరు' అభివృద్ధి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనతో ఆత్మకూరు నియోజకవర్గ భవిష్యత్ రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో సీఎం ఆత్మకూరు పర్యటనపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రెండోసారి ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటనకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొదటిసారి ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల నిమిత్తం సోమశిల పర్యటనకు వచ్చారని, నేడు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఆత్మకూరు నుంచే శ్రీకారం చుట్టడం ఆత్మకూరుకు గర్వకారణమన్నారు. నారంపేట వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 173 ఎకరాల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులో రోడ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి భూమిని అభివృద్ధి చేశామని, సిఎం ఈ ప్రాంతాన్ని సందర్శించి ఎంఎస్ఎంఇ పార్క్ పైలాన్ ఆవిష్కరించి ప్రారంభిస్తారని, ఇక్కడి నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామిక వాడలను సిఎం వర్చువల్‌గా శంకుస్థాపన,



పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి ఆనం

ప్రారంభోత్సవం చేస్తారని మంత్రి తెలిపారు. ఆత్మకూరు నారంపేట ఎపిఐఐసి పార్కు ఏర్పాటుతో భారీగా పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటుకానున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే లక్ష్యంగా 2047 ప్రణాళికను సిఎం రూపొందించినట్లు తెలిపారు. మెట్టప్రాంత యువత భవిష్యత్, ఉపాధి ఉద్యోగాలకు ఈ పారిశ్రామికవాడ బాటలు వేస్తుందని మంత్రి ఆకాంక్షించారు. గురువారం ఉదయం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30గంటలకు ఆత్మకూరులోని బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు సిఎం చేరుకుంటారని, అక్కడ ముఖ్యమంత్రికి, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారన్నారు. అనంతరం 11:50 గంటలకు నెల్లూరుపాలెంకు చేరుకుని ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, గిరిజనుల సమస్యలు తెలుసుకుంటారన్నారు. 12:10 నుండి 12:30 గంటల వరకు నెల్లూరుపాలెం గ్రామంలోని బిల్డింగ్ వర్కర్స్‌తో ముఖాముఖిగా మాట్లాడతారన్నారు. అనంతరం 12:35కు నారంపేట ఎపిఐఐసికు చేరుకుని ఎంఎస్ఎంఇ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం 1:30 నుండి 3గంటల వరకు ప్రజావేదికలో స్థానికులతో ముఖాముఖిలో పాల్గొంటారన్నారు. అనంతరం 3:05గంటలకు టిడ్కో గ్రౌండ్‌కు చేరుకుని 4:35గంటల వరకు పార్టీ కేడర్‌తో మాట్లాడిన అనంతరం 4:40 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకుని 5:45 గంటలకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని ముఖ్యమంత్రి పర్యటన వివరాలను మంత్రి వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ సిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

షర్మిల అరెస్టు అప్రజాస్వామికం
- సిపిఎం ఖండన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను గృహనిర్బంధం చేసి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ బుధవారం ప్రకటనలో ఖండించారు. 2015లో అమరావతి నిర్మాణానికి మట్టి, నీళ్లసర్దుబాటు చేసిన మోడీ ఇప్పుడు మళ్లీ అమరావతి నిర్మాణమంటూ నాటకాలాడుతున్నారు. దీనిని ప్రశ్నించి నందుకు బిజెపి గుండాలు షర్మిలాపట్లఅనుచితంగా ప్రవర్తించినట్లు ఆయన ఖండించారు. అమరావతికి ఇస్తున్న నిధులు గ్రాంటుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే షర్మిలను విడుదల చేయాలని కోరారు.

పాలిసెట్ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-కావలి : మంగళవారం జరిగిన పాలిసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 597 అభ్యార్థులకుకి గానూ 517మంది అభ్యర్థులు కావలి కోఆర్డినేటింగ్ సెంటర్‌లో హాజరయ్యారు. వీరిలో 344 మంది బాలురు, 173 మంది బాలికలు హాజరయ్యారని, కావలి సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.సుషీల్ కుమార్ ప్రియ తెలిపారు. సాధ్యమైనంత తొందరగా కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా ప్రారంభంకానున్నట్లు తెలియజేశారు.



జాఫర్‌అహ్మద్‌కు యుటిఎఫ్ సన్మానం

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని దుర్గంపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న షేక్ జాఫర్ అహ్మద్‌ను స్థానిక యుటిఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక షాదీ మహల్‌లో అంగరంగ వైభవంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో నిర్వహించారు. ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ ఈ సన్మాన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రిటైర్ ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్ సారథ్యంలో ముందుగా ప్రార్థనా గీతంతో కార్యక్రమం తర్వాత పహెల్గాం ఉగ్రవాద దాడిలో చెందిన పర్యాటకులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం నిర్వహించి షేక్.జాఫర్ అహ్మద్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ఆయన బంధువులతో పాటు స్నేహితులు సహ ఉపాధ్యాయులు విద్యార్థులు వందల సంఖ్యలో పాల్గొని గతంలో ఆయన పనిచేసిన వివిధ పాఠశాలల నుంచి సహఉపాధ్యాయులు విద్యార్థులు జిల్లా నలుమూలల నుంచి తరలిరావడం విశేషంగా మారింది. భారీ స్థాయిలో ఊరేగింపు పూలవర్షం బాణాసంచా కాల్చడం వేదికపై జాఫర్ అహ్మద్ సేవా కార్యక్రమాలు విధి నిర్వహణ అంకితభావం పట్ల ఆయన ఉన్న తీరును వివరించటం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం సహ ఉద్యోగస్తుల కాక స్థానికంగా ఉన్న వ్యాపారులు రాజకీయ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు, సీతారామపురం మాజీ జెడిపిటిసి దుగ్గిరెడ్డి, గురువారెడ్డి, రిటైర్ ఎంఇఒలు గానుగపెంట ఓబుల్ రెడ్డి, అల్లాభక్షు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు, ఉపాధ్యాయులు గౌస్ బాషా, యస్దాని, ఖాజా, గుజులపల్లి రామిరెడ్డి సయ్యద్ నబీల్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, నాయకులు, కుటుంబీకులు మిత్రులు పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎను కలిసిన డిసిసిబి చైర్మన్

ప్రజాశక్తి-కావలి : డిసిసిబి చైర్మన్‌గా నూతనంగా నియమితులైన మెట్టుకూరి ధనుంజయరెడ్డి బుధవారం కావలి ఎంఎల్ఏ కావ్య క్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. నూతనంగా పదవి లభించిన చైర్మన్ ధనుంజయరెడ్డిని కూడా ఎంఎల్ఏ క్రిష్ణారెడ్డి సత్కరించారు.

జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక గ్రంథాలయ శాఖలో వేసవి విజ్ఞాన తరగతుల మూడవ రోజు హాజరైన విద్యార్థులకు ఇన్‌ఛార్జ్ లైబ్రేరియన్ జనరల్ నాలెడ్జ్ తెలుగు మాసాలు నక్షత్రాలు, రాశులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా హాజరైన విద్యార్థులతో తెలుగు కథల పుస్తకాలను చదివించారు. నేటి విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో విద్యాభ్యాసం చేస్తున్నప్పటికీ మాతృ భాషలో పరిజ్ఞానం కలిగి ఉండటే తెలుగు భాషపై పట్టు సాధించగలరని సూచించారు. తెలుగు కథల పుస్తకాలు నిత్యం చదవడం వల్ల సులభతరం అవుతుందని, ఈ విషయంలో తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. గ్రంథాలయంలో బుధవారం నుండి జూన్ 6వ తేదీ వరకు ప్రతి బుధ, గురువారాల్లో శిక్షణ తరగతులను నిర్వహించబడతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించి హాజరయ్యే విధంగా కృషి చేయగలరని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్స్ నిర్వహించారు.

మధుసూదన్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : జమ్మూకాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాద బాధిత కుటుంబ సభ్యులను జనసేన పార్టీ జిల్లా నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ "షో ఆఫ్ నాయకులను చూశాను 40 నిమిషాల తనతో మాట్లాడి, తమ బాధను తనతో తీసుకెళ్లిన పవన్ కళ్యాణ్‌ను చూస్తే, అక్క ధైర్యంగా ఉండన్న, ఆ తల్లికి తోడుగా తమ అందరినీ ముందుకు నడిపించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మద్దతుగా ఉన్నారని సగర్వంగా తెలిపామన్నారు. మధుసూదనరావు తల్లిదండ్రులకు ఇకనుంచి నేనుందేమయ్య వారి బిడ్డలను ముందుకు నడిపించాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ, ధైర్యంగా ఉండండి అని మధుసూదన్ భార్యకు తెలిపామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యాలయ ఇన్ఛార్జ్ జమీర్, కావలి నాయకులు సమ్మను వెంకటసుబ్బయ్య, సందీప్, సర్వేపల్లి నాయకులు బైనబోయిన ప్రసాద్ యాదవ్, పవన్ యాదవ్, రాజేష్, పోలయ్య, వెంకట్ యాదవ్, మహేష్ పాల్గొన్నారు.

వైసిపి నేతలు పరామర్శ:

ప్రజాశక్తి-కావలి : పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదనరావు కుటుంబ సభ్యులను బుధవారం, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంఎల్‌సి మేరిగ మురళి, కావలి మాజీ ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట మాజీ ఎంఎల్ఏ కిలివేటి సంజీవయ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని, వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కావలి మాజీ ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రూ.5లక్షలు తనవంతు ఆర్థిక సహాయం ప్రకటించారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో ఇటీవల ఉగ్రవాదుల దాడులలో మృతి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు కుటుంబ సభ్యులను, కాపు నేత పారిశ్రామికవేత్త దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు ఆకాల మృతితో వారి కుటుంబ సభ్యులను బుధవారం దామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు పరామర్శించారు. వారిరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఖండిస్తూ ఇటువంటి సమయంలో భారతదేశం అంతా కలసికట్టుగా ఉండాలని తెలిపారు. మీ కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు మృతి చెందడం కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు.

విద్యార్థులకు భోజనం ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం కచ్చేరి మిట్ట నివాసులు ఆహారి రామకృష్ణ వారి అమ్మ ఆహారి రంగనాయకమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు, కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు విశ్రాంత లెక్చరర్ ఎంవిఎన్ ప్రసాద రావు కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా, ట్యూషన్ టీచర్లు పాల్గొని భోజనం వితరణ చేశారు.

పలువురికి రామిరెడ్డి పరామర్శ


ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో ఇటీవల మరణించిన పలువురు వ్యక్తుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎంఎల్‌ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు మద్దిబోయి వీరరఘు, మేకల శ్రీను, విఎస్ఆర్ పేట ఎంపిటిసి సుందర్ రాజ్, యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, గుత్తి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

దామిశెట్టికి నివాళులు

ప్రజాశక్తి-కావలి : దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు బుధవారం జరిగిన పెద్ద ఖర్మకు జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆళహరి సుధాకర్ హాజరై, వారి చిత్రపటం పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామిశెట్టి శ్రీనివాసులునాయుడు కావలిలో తనకంటూ ఓ రాజకీయ నాయకుడిగా గుర్తింపు ఉన్న వ్యక్తి ఎప్పుడు కనిపించిన నన్ను ఎంతో ప్రేమతో పలకరించేవారని తెలిపారు. ఆయనకు జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికుల తరుపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని తెలిపారు.

18న వాసవి కన్యకాపరమేశ్వరి పున:ప్రతిష్ట

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మే 18వ తేదీన వాసవి మాత పున:ప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవం కన్నుల పండుగలా జరగనుందని, శృంగేరీ జగద్గురు శ్రీ విధుశేఖర భారతీ స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ వేడుకలు మే 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు కందుకూరు వెంకట సత్యనారాయణ, సభ్యులు కార్యక్రమం బ్రోచర్స్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో కమిటీ ప్రచార కార్యదర్శి సి.వి.సి. సత్యం, ప్రముఖులు ఒలేటి నాగేశ్వరరావు, కోశాధికారి నల్లూరి రోశయ్య, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, గాదంశెట్టి వేణుగోపాల్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

ఏటూరు మోహన్ రెడ్డి సంతాపసభ

ప్రజాశక్తి-అల్లూరు

మండల పరిధిలోని ఏటూరు మోహన్ రెడ్డి సంతాప సభ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఏటూరు మోహన్ రెడ్డి ఇందుపూరులో 1942 పుట్టి చిన్నపాటి నుండి కమ్యూనిస్టు భావజాలం కలిగి 1981లో అల్లూరులో నివసితులై జక్కా వెంకయ్య సహకారంతో అల్లూరి మండలంలో అనేకమంది యువకులు సమకూర్చి కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలమైన ఉద్యమంగా ఏర్పాటు చేసే క్రమంలో ఇక్కడ అనేక ప్రజా ఉద్యమాలు పోరాటాలకి నాయకత్వం వహించి విద్యార్థి సంఘాలను కూడా ఏర్పాటు చేసేదానికి కృషి చేశారని తెలిపారు. పేదలకు కూడు గుడ్డ నినాదంతో ప్రతి పేదవాన్ని కలిసి పేదలకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశాడని కొనియాడారు. మండలంలోని వ్యవసాయ కార్మికులు రైతులు వారి సమస్యలను ప్రధానంగా ముందుకు తీసుకెళ్లే అటువంటి కార్యకలాపాలను చేపట్టారని తెలిపారు. పార్టీ ముందుకు నడిపించేందుకు ముందుండేవారిని తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టుగా ఉండడం తమ అదృష్టమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు తుళ్ళూరు గోపాల్, ఎస్‌కె.రెహనాబేగం, గోపసాని రమేష్, షేక్ రషీద్, నేతగని రమణయ్య, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



వైసిపి ప్రభుత్వంలోనే నీటి అపహరణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని రాముడుపాలెం పంచాయతీలో నీటి అపహరణ మొదలైంది వైసిపి ప్రభుత్వంలోనని రాముడుపాలెం టిడిపి నాయకులు బండ్ల మల్లికార్జున గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం రాముడుపాలెంలో బుధవారం టిడిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ పంపు ఆపరేటర్ల వ్యాఖ్యలను ఆయన ఖండించారు. పేదల కందించే పంచాయతీ సాగునీరు వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకుడు తన బర్రెల ఫామ్‌కు, పంట తోటలకు అక్రమంగా వాడుకున్నారని తెలిపారు. ముందు ఆ కనెక్షన్లను కట్ చేసి తరువాత మిగతా వారిపై నిందలు వేయాలని ఎద్దేవా చేశారు. తప్పులు చేసే వైసిపి నాయకులు ఆ తప్పులను పక్కన వారిపై రుద్దటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు వైసిపి హయాంలోనే రొయ్యల ప్లాంట్‌కు కనెక్షన్లు ఇచ్చారని అది అలాగే కొనసాగుతున్న నేపథ్యంలో కొందరు పనిగట్టుకుని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నార న్నారు. మళ్లీ ఇటువంటి నిందలు పునరావృతం అయితే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో అన్నబత్తిన శ్రీనివాసులు, ఈదురు అశోక్, తేజ, మధు, వెంకటరమణయ్య, తదితరులున్నారు.

హైలెవెల్ కెనాల్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆనం సంజీవ రెడ్డి సోమశిల హైలెవెల్ కెనాల్ పనులు పూర్తి చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాన్ డెల్టా మండలాలైన ఆత్మకూరు, మర్రిపాడు, ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు, అనంతసాగరం మండలాల్లో 90వేల ఎకరాలకు సాగునీరు, 2.5లక్షల మందికి తాగునీరు అందించేందుకు అప్పటి ప్రభుత్వం 2012లో కెనాల్ పనులను ప్రారంభించిందని, కానీ అప్పటి ప్రభుత్వం కేటాయించిన నిధులతో సగ భాగం పనులు పూర్తికాగా మళ్లీ వచ్చిన రెండు ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో పనులు ఆగిపోయాయ న్నారు. ఈ ప్రాజెక్టుకు మొదటి పడమటి నాయుడుపల్లి దగ్గర కేతమన్నేరువాగు మీద కట్టాల్సిన డ్యామ్‌కు ఇప్పటికి శంకుస్థాపన చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టకపోతే గత ప్రభుత్వంలో వచ్చిన వందల కోట్లు విలువైన మోటార్ పంపుసెట్లు, పైపు లైన్లు తుప్పు పట్టి పోతాయన్నారు. ఈ మండలాల్లో నీటి సౌకర్యం లేకపోవడంతో బంగారు లాంటి పంటలు పండే పొలాలు బీటలు వారి ప్రజలు వలసలు వెళ్తూ, ఇళ్ళదగ్గర వృద్ధులు తప్ప యువకులు



మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

లేరన్నారు. ఈ ప్రాంతాల్లో బోరు వేయాలంటే 500 అడుగులు వేసినా నీళ్ల పడే పరిస్థితి లేదన్నారు. ఫ్లోరిన్ శాతం అధికంగా ఉండడం వల్ల ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని తెలిపారు. తాగు, సాగు నీరు అందించి వరప్రసాదినిగా ఉండే సోమశిల హైలెవెల్ కెనాల్‌కు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచి నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా పోయిన బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆత్మకూరు నియోజక వర్గంలో పర్యటనకు వస్తున్న సందర్భంగా ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలుసుకొని సోమశిల హైలెవెల్ కెనాల్‌కు నిధులు కేటాయించాలని వాగ్దానం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, నాయకులు సూర్యనారాయణ, మహమ్మద్ పాల్గొన్నారు.



నంద్యాల రాజశేఖర్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపిఎస్ ఆర్‌టిసి సంస్థలో 30 సంవత్సరాలుగా డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యునియన్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు అభినందనీయమని పలువురు నాయకులు ప్రశంసించారు. బుధవారం నంద్యాల రాజశేఖర్ ఉద్యోగ విరమణ సందర్భాన్ని పురస్కరించుకొని నగరంలో ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజనల్ కార్యదర్శి ఏ.కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నంద్యాల రాజశేఖర్ ఉద్యోగ విరమణ సభకు హాజరైనా నాయకులుమాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ తోటి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఉద్యామాలకు శ్రీకారం చుట్టారన్నారు. అంతే కాకుండా ఆర్‌టిసిలో ప్రయాణించిన వారి పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరిస్తూ సంస్థ పేరు ప్రతిష్టను పెంపొందించారన్నారు. ఉద్యోగ విరమణ చేసిన తరువాత ట్రేడ్ యూనియన్ అభివృద్ధికి సలహాలు, సూచనలు చేస్తూ తన సేవలను అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం, వి.కృష్ణారావు, అచ్యుతరెడ్డి, ఖాజావల్లి, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, పెంచలనర్సయ్య, అల్లాడి గోపాల్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

రూ.50లక్షల ఆర్థికసాయం అభినందనీయం
- డిసిఎంకు జనసేన నాయకులు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కావలి

ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదన్ కుటుంబానికి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.50 లక్షల ఆర్థికసాయం చేయటం అభినందనీయమని జనసైనికులు పేర్కొన్నారు. బుధవారం కావలి పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్, జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, మధుసూదన్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని పవన్ కళ్యాణ్ భరోసా ఇవ్వడం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఆయన ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తారన్నారు. మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందిస్తామని పవన్ కళ్యాణ్



హామీనిచ్చారని, ఆయనకు జనసేన నాయకులు కతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ.50లక్షల ఆర్థిక సహాయం మధుసూదన్ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు మధుసూదన్ కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వడం జరుగుతుంద న్నారు. పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తిని భారతదేశంలో మునుపెన్నడూ చూడలేదని, భవిష్యత్తులో ఉండబోరని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ షేక్ జమీర్, పట్టణ ఉపాధ్యక్షుడు గాదంశెట్టి రవికుమార్, జిల్లా నాయకులు పవన్ కుమార్ యాదవ్, దగదర్తి మండల అధ్యక్షులు వెంకట్ యాదవ్, సీనియర్ నాయకులు పోకల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ, ఎంఎల్‌సి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఉత్తరక్రియల కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డితో కలిసి ఎంఎల్‌ఎ బీద రవిచంద్ర బుధవారం పాల్గొన్నారు. శ్రీనివాస నాయుడు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ కావలి డిబిఎస్ కళాశాల ఛైర్మన్ దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు మరణం కావలికి తీరని లోటు అని తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు సర్పంచిగా, కౌన్సిలర్‌గా, రైస్ మిల్లర్స్, ఆయిల్ డీలర్స్ అసోసియేషన్‌లలో విశిష్ట సేవలను అందించారన్నారు.

దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు కుటుంబసభ్యులు సైతం ఎంపిటిసి, ఎంపిపి, జెడ్‌పిటిసి, కేంద్ర సహకార బ్యాంక్ సభ్యులుగా సేవలను అందిస్తూ ప్రజా జీవితంలోఉన్నారు. కాంగ్రెస్, టిడిపి, వైసిపిలో ఉన్నప్పటికీ పార్టీలకతీతంగా అందరితో సఖ్యతగా వ్యవహరించే గొప్ప వ్యక్తి దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు అని తెలిపారు. కార్యక్రమంలో కావలి టిడిపి నాయకులు పొట్లూరు శ్రీనివాసులు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణం వైకుంఠపురం లోని అనపగుంట పూడిక తీత పనులను ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనపగుంటలోకి మురుగునీరు చేరకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూడికతీత పనులు వల్ల సమీపంలోని బావుల నీరు కూడా కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రజలు, అధికారులు అందరి సూచనలతో అనపగుంటకు ఒక కొత్తరూపం తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ. సాయిరామ్, టిడిపి నేతలు కండ్లగుంట మధుబాబు నాయుడు, పొట్లూరు శ్రీనివాసులు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

నేడు పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో గురువారం ఉదయం గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేస్తామని ఎంపిడిఓ నగేష్ కుమారి ప్రకటనలో తెలిపారు. మండలంలో మేలో 6987 పెన్షన్లకు, రూ.2 కోట్ల 99 లక్షలు నగదు ఉదయం 6 నుండి పంపిణీ చేయడానికి సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు.

విట్స్‌లో బాస్కెట్‌బాల్ వేసవి శిక్షణ

ప్రజాశక్తి-కావలి

విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నెల్లూరు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి 30వ తేదీవరకు బాస్కెట్ బాల్ వేసవి శిక్షణ ఉదయం, సాయంత్రం రెండు పూటలా శిక్షణ ఇవ్వబడునని కళాశాల వ్యాయమ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు జోసెఫ్ సుకుమార్, పి.భాస్కర్ రావు ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల 16 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. శిక్షణ పొందగోరు వారు మే 1వ తేదీ ఉదయం 6 గంటలకు, లేదా సాయంత్రం 4 గంటలకు బాస్కెట్ బాల్ కోర్టులో హాజరు కావాలని కోరారు.

టిడిపిలో చేరిన 75వైసిపి కుటుంబాలు

ప్రజాశక్తి వరికుంటపాడు



మండలంలోని జికొండారెడ్డిపల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మూలె వీరారెడ్డి, ఆయన అనుచరవర్గం సుమారు 75 కుటుంబాలు వైసిపిని వీడి బుధవారం ఎంఎల్ఏ కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండలం, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో వారి ఒప్పందం మేరకు చేరికలు జరిగాయి. ఎంఎల్ఏ కాకర్ల సురేష్ తెలుగుదేశం జెండాలను కప్పి వైసిపి నాయకులను సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో వరికుంటపాడు మండలం తన సొంత మండలం అని ఇక్కడ నుండే తిరిగి మళ్లీ చేరికలు జరగడం శుభపరిణామమన్నారు. పార్టీ పట్ల ఆకర్షితులై వచ్చే వారిని స్థానిక నాయకులు ఆహ్వానించాలన్నారు. అందరికీ ప్రాధాన్యత ఉంటుందని ఇందులో సందేహాలు వద్దన్నారు. అదేవిధంగా త్వరలో గండిపాలెంలో భారీగా చేరికలు జరుగుతాయన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో రూ.160కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఇప్పటికే రూ.100 కోట్లు పనులు పూర్తికాగా రూ.60కోట్లకు ప్రతిపాదనలు జరిగి పనులు ప్రారంభించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ రోజుకు 18 గంటలు పని చేస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉదయగిరి నియోజకవర్గంలో తాను కూడా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఎంఎల్ఏ కాకర్ల సురేష్‌కు మూలే వీరారెడ్డి నాయకత్వంలో అనుచర వర్గం, మండల నాయకత్వం పూల వర్షం కురిపిస్తూ భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చుతూ బ్యాండ్ మేళం నడుమ ఘన స్వాగతం పలికారు. ఎంఎల్ఏ కాకర్ల సురేష్‌ను శాలువాలు పూలమాలలలు గజమాలతో ఘనంగా సన్మానించారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్, మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జెడ్‌పిటిసి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుపల్లి వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ రమణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసారెడ్డి, మాజీ కన్వీనర్ వెంకయ్య, ఉదయగిరి నాయకులు సిహెచ్ బయన్న, ఎస్ కే రియాజ్, బొజ్జ నరసింహులు, తదితరులు ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

బద్దిపూడి రమణయ్య - వెంకమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు బద్దిపూడి సుధాకర్ ఆధ్వర్యంలో మండలంలోని పూన్నూరు గ్రామంలో బుధవారం సుశీల నేత్రాలయ కంటి ఆసుపత్రి వారితో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నూరు గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నబోయిన చెంచుకిషోర్ విచ్చేసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచి పనిచేసే వారికి తమ అండదండలు ఎప్పుడూ ఉంటాయన్నారు. సుశీల నేత్రాలయ హాస్పిటల్ వారికి, డాక్టర్ రోహితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బాలబొమ్మ వెంకటశేషయ్య, చిట్టిబోయిన శోభన్ బాబు, తిరకాల శ్రీనివాసులు, ముంగర విజయ్, కృష్ణ, ఉడత సుమన్, తదితరులు పాల్గొన్నారు.

రాజధాని శంకుస్థాపనకు తరలిరండి..

ప్రజాశక్తి - ఉదయగిరి : మే రెండవ తేదీన శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో రాజధాని శంకుస్థాపనకు వేలాదిగా తరలి రావాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక స్వగృహంలో ఆయన మాట్లాడుతూ 2న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా లక్ష కోట్ల పనులకు అమరావతిలో శంకుస్థాపన చేయబోతున్నారని ఇది ఒక మహర్దశ అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. రాజధానిలో రైతులు 33వేల ఎకరాల భూమిని స్వచ్ఛందం



గా రాజధాని నిర్మాణానికి ఇచ్చారని దేశ చరిత్రలో ఇది మొదటిదని ఆయన అన్నారు. ఉదయగిరి, సీతారామపురం మండల కన్వీనర్లు బయన్న, ప్రభాకర్ రాజు, దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్ర బాబు, ఎస్సీసెల్ కన్వనర్ నాళ్ళిపోగు రాజా, మాజీ మండల కన్వీనర్ బొజ్జా నర్సింహులు, అంబటి మస్తాన్, రామ్మోహన్ పాల్గొన్నారు.

మేడే
నెల్లూరు జిల్లా
ప్రత్యేక అనుబంధం - 8 పేజీలు కలర్
Advt Feature
ప్రజాశక్తి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం 1 మే 2025

సుందరయ్య.. వందనమయ్య..!

సుందరయ్య మా ఆశ.. శ్వాస నీవేనయ్యా.. సింహపురిలో పురుడుబోసుకొని ... భరతమాత ముద్దుబిడ్డగా ఎదిగావ య్యా... సింహపురి చరిత్రను దేశానికి చూపించావయ్యా... దళితులపై పెత్తందారుల ఆగడాలను అడ్డుకున్నా వయ్యా.... శతవసంతాలు దాటిపోయినా మీ జ్ఞాపకాలు మా మదిలోనే ఉన్నాయయ్యా... పేదలు, కార్మికులు, కర్షకులు, కష్టజీవుల కోసం జీవితాంతం పరితపించినావయ్యా....నీవు మా కళ్ల ముందు లేకపోయినా మీ ఆశయాలు మా గుండెల్లో గూడు కట్టుకున్నాయయ్యా...మరో శతాబ్దం గడిచినా మీ పేరు...మీ రూపం...మీ జ్ఞాపకాలు నేటి తరానికి తీపి గుర్తులుగానే ఉంటాయి. మీరు రగిలిచ్ని విప్లవ స్ఫూర్తితో ముందుకుపోతూనే ఉంటుంది. 1913 మే 1న విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఉదయించిన ఎర్రసూర్యుడు... 1985 మే 19న అస్తమించారు. ఒక సాధారణ వ్యక్తిగా వచ్చి ప్రపంచానికి మార్గదర్శిగా మారి మనల్ని వదిలి వెళ్లిన భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య ఆయన 112 వ జయంతి నేడు. సుందరయ్య లాంటి వ్యక్తిని బూతద్దం కాదు.. శాటిలైట్‌తో దేశమంతా వెతికినా ఒక్కరూ కనిపించరు..

- ◆నీవే.మా ఆశ, శ్వాసయ్య..!!
- ◆నేడు 112వ జయంతి
- ◆మేడే సంబరాల్లో కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పుచ్చలపల్లి సుందరయ్య ఇది పేరు కాదు... కోట్లాదిమందికి విప్లవ స్ఫూర్తి. చివరి రక్తపుబొట్టు వరకు ఎర్రజెండాను దేశవ్యాపితంగా రెపరెపలాడించిన మన సింహపురి ముద్దుబిడ్డ. భరతమాత ప్రియ పుత్రులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నిరాడంబరతకు ఆయన నిలువుటద్దం..నిత్య అధ్యయన శీలి. క్రమశిక్షణకు పెట్టింది పేరు.. అపార విజ్ఞానవంతుడు.. తెల్లటి పైజామాలో గొంగళిపైన కప్పుకొని నిర్మలంగా కనించే విప్లవమూర్తి. విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో పుచ్చలపల్లి శేషమ్మ, వెంకటరామిరెడ్డి దంపతులకు 1913 మే 1న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. బాల్యం నుంచే అభ్యుదయ భావాలున్నాయి. అమీర్ హైదర్‌ఖాన్ ప్రోత్సాహం, స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమం వైపు అడుగులేశారు. తన తుది శ్వాసవరకు పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం పోరాడారు. విశాలాంధ్రలో ప్రజా రాజ్యం రావాలని సుందరయ్య ఆశించారు. విశాలాంధ్ర ఏర్పాటు జరిగింది.



పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజారాజ్యం రాలేదు. సుందరయ్య కలలుకన్న విశాలాంధ్ర ఇప్పుడు రెండు ముక్కలైంది.

స్వగ్రామం నుంచే ఉద్యమం..!

సుందరయ్య తన స్వగ్రామం నుండే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 15 ఏళ్ల పసిప్రాయంలో ప్రజల కోసం పెద్దలను ఎదిరించి నిలిచారు. వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించారు.అక్కడ నుండే ఉద్యమం ప్రారంభించారు. వ్యవసాయ కూలీలకు న్యాయమైన కూలీలు అందిం చేందుకు అయన పునాది వేశారు. 1936లో గ్రామంలో కూలీ సంరక్షణ సంఘం ఏర్పాటు చేశారు. దానిని రాష్ట్ర వ్యాపితంగా విస్తరించి వ్యవసాయ కార్మిక సంఘం నిర్మించారు. ▶ 8లో

సుందరయ్య.. వందనమయ్య..!

(మొదటి పేజీ తరువాయి)

ఆ సంఘం ఇప్పుడు దేశవ్యాపితంగా వ్యవసాయ కార్మికులకు అండగా అతి పెద్ద సంఘంగా ఏర్పడింది. సుందరయ్య స్ఫూర్తితో దేశంలో అనేక కూలి పోరాటాలు సాగుతున్నాయి. స్వామీ వివేకానంద ఉపన్యాసాలకు సుందరయ్య ఆకర్షితులయ్యారు. ఆయన సోదరులు డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నబాటలోనే నడిచారు. పేద ప్రజల పట్ల ప్రేమానురాగాలు పెంపొందించుకొని ప్రజల మనుషులుగా మారిపోయారు. సుందరయ్య రష్యా సోషలిజం- విప్లవం గురించి అధ్యయనం చేశారు. ఉత్తర భారతదేశం నుండి దక్షణ భారత దేశానికివచ్చిన అమీర్ హైదర్‌కాన్ సుందరయ్యను ఎంతగానో ప్రోత్సహించి కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికి బాటలు వేసేలా చేశారు. దేశం గర్వించదగ్గ నేతగా ఆయన ఎదిగారు. ఇప్పటికీ సుందరయ్య చరిత్రను రాజకీయ నేతలు అధ్యయనం చేస్తారంటే ఆయన నిబద్ధత, నిజాయతీ అర్ధమవుతోంది. చిన్నపాటి పదవివస్తేనే కోట్ల రూపాయలు సంపాదించుకునే ఈ రోజుల్లో ఆయన తన ఆస్తిని సైతం పేదల కోసం ఖర్చుచేసిన త్యాగజీవి. పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లిన ఒకే ఒక్కరు మన సుందరయ్య. ఇది ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు. నేటి తరం



అరుణ తోరణాలరెపరెపలు..

రాజకీయ నాయకులకు ఆయన స్ఫూర్తి ప్రదాత అలాంటి నేతను శాటిలైట్ వేసుకొని దేశమంతా వెతికినా ఎక్కడా కనిపించరు. అది మన సుందరయ్య నిజాయతీ, ఆ మహనుభావుడు జయంతినేడు . ఆయన జ్ఞాపకాలు మాత్రం మనపక్కనే బుజంతట్టి నిద్రలేపుతున్నాయి. ఆయన స్ఫూర్తితో పనిచేసినప్పుడు ఆయనకు మనమిచ్చే నివాళి.

విశాలాంధ్రలో ప్రజా రాజ్యం కోసం..!

సుందరయ్య విశాలాంధ్రలో ప్రజారాజ్యం రావాలి. చూడాలని పోరాటం చేశారు. 1942లో విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే పుస్తకం రచించారు. సుందరయ్య ఆశించినట్లు చెన్నయ్ నుండి రాష్ట్రం విడిపోయి తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలు ఒక్కటై విశాలాంధ్ర ఏర్పడింది. ప్రజా రాజ్యం కోసం సుందరయ్య పనిచేశారు. రాష్ట్రంలోని వనరులు, అభివృద్ధిపై సమగ్ర అవగాహన కలిగిన నేత ఎవరైనా ఉన్నారంటే అప్పట్లో సుందరయ్య మాత్రమే . విశాలాంధ్ర రెండు ముక్కలైపో యింది. పాలకులు ప్రజా సంక్షేమం, అభివృద్ధి, నిజాయతీ వంటి అంశాలను పట్టించుకోకుండా పదవంటే కేవలం అధికారం కోసం అనేలా వ్యవహరిస్తున్నారు. సుందరయ్య లాంటి మహానుభావులను స్మరించుకుంటేనైనా భావితారాలకు భవిష్యత్తు ఉంటుంది. తరాలు మారినా, యుగాలు గడిచినా సుందరయ్య ముద్ర ప్రజల్లో ఎప్పటికీ ఉంటుంది.

కులవివక్షకు వ్యతిరేకంగా....

సుందరయ్య తన చిన్ననాడే కులవివక్షను వ్యతిరేకించారు. తన పేరులోని రెడ్డి ఒక సామాజిక వర్గాన్ని తెలుపుతుందనే ఉద్దేశంతో ఆ పదాన్ని తొలగించుకున్నారు. అప్పటి నుంచి ఆయనను సుందరయ్యగా పిలిచేవారు. గ్రామంలో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఊర్లో ఉన్న నీళ్ల బావిలో దళితులు నీళ్ల తీసుకోడానికి అవకాశం లేకుండా పెత్తందారులు చేశారు. దీనిపై ఆయన పెత్తందారులతో యుద్ధమే చేశారు. దళితవాడ, ఊర్లో ఉన్న బావిలోని నీళ్ల కలిపి అందరూ ఒక్కటేనని కులం లేదని నిరూపించారు. ఊర్లో జరిగే వేడుకలకు దళితులను దూరంగా పెట్టడడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరినీ కలిపి సహబంతి భోజనాలు ఏర్పాటుచేశారు.



17వ డివిజన్‌లో రెపరెపలాడుతున్న ఎర్రతోరణాలు

తుది శ్వాసవరకు పేదల కోసమే....

సుందరయ్య తుది శ్వాసవరకు పేదల కోసమే ఆలోచించారు. జీవించారు. ఆరోగ్యం సహకరించకపోయినా పార్టీ, ప్రజల కోసం పనిచేశారు. ఆయనకు మూడు ఆపరేషన్లు జరిగాయి., కామెర్లు కావడంతో 1953లో ఢిల్లీలో ఒకసారి ఆపరేషన్ చేశారు. పేగుల్లో పుండు ఏర్పడడంతో మళ్లీ మద్రాసులో చేశారు. మూడో సారి 1960లో రష్యాలో ఆపరేషన్ చేశారు. వైద్యులు వదిలిన చిన్న పేగు పెద్దదైంది. దాంతో అన్నంతిన్న రెండు గంటల వరకు నిద్రపోయేవారు కాదు. 1985 మే 19న మద్రాసులో అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాసవిడిచారు. నేడు ఆయన జయంతి ఆయన జ్ఞాపకాలు మాత్రం అలాగే ఉండిపోయాయి. ఆయన వదిలి వెళ్లిన బాధ్యతలు మన ముందు అలాగే ఉన్నాయి. ఆయన ఆశయసాధన కోసం పనిచేసినప్పుడు ఆ మహానుభావుడికి మనం ఇచ్చే నివాళి...

ప్రజా సమస్యలే అజెండా.. పార్టీ బలోపేతమే లక్ష్యం..!

సిపిఎం 17వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు

నెల్లూరు రూరల్ పరిధిలోని సిపిఎం 17వ డివిజన్ శాఖ వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో పార్టీని బలోపేతం చేస్తోంది. నేటి సమాజంలో కమ్యూనిస్టులు ప్రజలకు ఎందుకు అవసరం. వారు లేకపోతే ప్రజలు ఏమి కోల్పోతారు. కమ్యూనిస్టులు యొక్క ప్రాధాన్యతను తెలిపే దానికి , ఆ డివిజన్లో వివిధ రకాల పద్ధతుల్లో ప్రస్తుత తరానికి తగ్గట్లుగా అనేక కార్యక్రమాలను ప్రజల ముందుకు నిరంతరం తీసుకెళ్తోంది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిణామాలు ప్రజలకు అర్థమయ్యేటట్టుగా అక్కడే 17వ డివిజన్ శాఖ పనిచేస్తోంది. ప్రధానంగా స్థానిక సమస్యలను కేంద్రీకరించి సమస్యల పరిష్కారం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ప్రజలతో సంబంధాలను పెంచుకునే దానికోసం నిరంతరం జనరల్ బాడీలు నిర్వహిస్తోంది. నిరంతరం ఏదోఒక కార్యక్రమం 17వ డివిజన్ సిపిఎం ఆద్వర్యంలో జరుగుతూనే ఉంది. ప్రజలకు ఎంత దగ్గరయ్యామో అనే విషయానికొస్తే స్థానికంగా నివసించే ప్రజలు వాళ్ళ సొంత విషయాలను సైతం కుటుంబ వ్యవహారాలను సైతం అక్కడ పార్టీ నాయకత్వం దష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించుకుంటారు. పోలీస్ స్టేషన్ నుంచి ఎస్ఎంఎస్ వచ్చిన కూడా స్థానిక సిపిఎం ఆఫీసుకు వచ్చి విషయం తెలియజేసి ఆ సమస్యను కూడా పరిష్కారం చేసుకునే దానికి అక్కడ పార్టీ నాయకత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది. స్థానిక కార్యక్రమాలతో పాటు జిల్లా రాష్ట్రం కేంద్ర పార్టీలు ఇచ్చే కార్యక్రమాలను ముందుండి జయప్రదం చేసే దానికి 17 శాఖ కీలకపాత్ర పోషిస్తుంది. ప్రస్తుత తరాన్ని ఆకట్టుకునే దానికోసం వినూత్నమైన పద్ధతిలో ఎప్పటికప్పుడు యువజన సంఘం, మహిళా సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆటో యూనియన్, రోడ్డు మార్జిన్ టమోటా యూనియన్ ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ప్రజల కోసం ప్రజలతో మమేకం అయ్యే దానికోసం, రోజు ఉదయాన్నే గుడ్ మార్నింగ్ సిపిఎం కార్యక్రమంతోపాటు పాటు, ప్రారంభించింది. సిపిఎం మాట మంచి కార్యక్రమం, ఇంటింటికి సిపిఎం జనం కోసం సిపిఎం అనే కార్యక్రమాలతో ప్రజలను ఆకట్టుకుంటుంది. 17 డివిజన్లో కొన్ని అసాంఘిక శక్తులకు వ్యతిరేకంగా, వారిలో భయం.. పార్టీ గౌరవం పొందేలా కొన్ని కార్యక్రమాలు చేపట్టింది. కామ్రేడ్ జక్కా వెంకయ్య గారి పేరుతో ఆఫీసు నిర్మాణం చేసింది. పార్టీ సభ్యులను ఎప్పటికప్పుడు సిద్ధాంతపరమైనటువంటి ఆలోచన విధానంతో క్రమశిక్షణగా ముందుకెళ్తోంది. కొత్త సమీకరణలు చేసుకున్నే దానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి మరింతగా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తోంది. ప్రజా సంఘాలను బలోపేతం చేసే దానికి మరింత తీవ్రమైన కషి చేసి పార్టీ పునాదులను పటిష్టపరుచుకునేందుకు నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఓట్లు.. సీట్లు అనే ప్రాతిపదికకాకుండా కేవలం పార్టీ బలాన్ని పెంచుకునే కార్యక్రమాల ను నిర్వహించాలని ఆ డివిజన్ శాఖ నిర్ణయించుకుని ముం దుకు సాగుతూ ఇతర డివిజన్లకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో నేడు జరిగే మేడే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిపిఎం 17వ డివిజన్ శాఖ ఏర్పాట్లు చేసుకుంది. కార్మిక వర్గ శ్రేయస్సు కోసం నిరంతర సేవాకార్యక్రాలు నిర్వహిస్తోంది..



కట్టా సతీష్, సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు

మున్సిపల్ కార్మికుల అలుపెరగని పోరాటం

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నేతృత్వంలో హక్కుల సాధన

మున్సిపల్ కార్మికులు అనేక పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకున్నారు. ఇంకనూ తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమించే మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనివ్వాల్సిన అవసరముంది. వారికి హెల్త్ అలవెన్స్ రూ. 6,000 వేతనంతో కలిపి ఇచ్చేవారు. తర్వాత 2022 జనవరి నుండి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర బడ్జెట్ లేదు.. దీంతో హెల్త్ అలవెన్స్ ఆపేశారు. దీంతో కార్మికులు దాదాపు నాలుగు నెలల పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ 2022 జూలై 11 నుంచి దాదాపు ఐదు రోజులు సమ్మె నిర్వహించారు. నెల్లూరు కార్పొరేషన్, కావలి, ఆత్మకూరు, కందుకూరు మున్సిపాలిటీలలో వివిధ రూపాలలో ఆందోళనలు చేశారు. ప్రభుత్వం దిగివచ్చి హెల్త్ అలవె న్స్ యథావిధిగా కొనసాగించడంతోపాటు, ఆరు నెలల బకాయిలు విడుదల చేసింది. దీంతో ఒక్కో కార్మికుడికి రూ. 36 వేల హెల్త్ అలవెన్స్ బకాయిలు అందాయి.

సమస్యలు పరిష్కరించాలి

మృతిచెందిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ బకాయిలు కార్మికుల ఖాతాలో జమ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, చట్టబద్ధంగా ఇవ్వాల్సిన సెలవులు అమలు చేయాలని జిల్లా వ్యాప్తంగా పోరాటాలు చేసి తమ హక్కులు సాధించుకున్నారు. నెల్లూరు కార్పొరేషన్ లో దాదాపు నెలరోజుల పాటు దశలవారీగా ఉద్యమాలు చేశారు. నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ చేత రాతపూర్వకంగా హామీ ఇచ్చి, అమలు చేసే విధంగా జిఒలు సాధించుకున్నారు. ఫేస్ యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగస్తులు మాదిరిగానే, మున్సిపల్ కార్మికులు కూడా సొంతంగా డబ్బులు పెట్టి స్మార్ట్ ఫోన్లు తీసుకుని, యాప్ డౌన్లోడ్ చేసుకుని, ముఖ హాజరు వేసుకోవాలని, లేదంటేఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించింది. దీనికి నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన చేసి విజయం సాధించారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఆందోళనలు చేపట్టారు. ఈ డిమాండ్స్ సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. కార్పొరేషన్ మున్సిపల్ కార్యాలయాల వద్ద రిలే దీక్షలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడి, భారీ ర్యాలీలు నిర్వహించారు. నవంబర్ 25. 2023న నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించగా, పోలీసులు అడ్డుకొని లాఠీచార్జి చేసి, కేసులు బనాయించి అరెస్టులు చేశారు. 25 మందిపై పోలీసులు కేసులు పెట్టారు.

నిరవధిక సమ్మెతో...

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్స్ తో డిసెంబర్ 26 నుంచి జనవరి 10, 2024 వరకు 16 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా జిల్లాలో నెల్లూరు కార్పొరేషన్, ఆత్మకూరు, కావలి, కందుకూరు మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.కార్మికులు పోలీసు నిర్బంధ ఖండను లెక్కచేయకుండా, వీరోచితంగా పోరాడారు. అధికారులు పోటీ కార్మికులను పెట్టి రాత్రి సమయాల్లో వారి చేత పని చేయించి సమ్మెను విచ్ఛిన్నం చేసే దానికి ప్రయత్నం చేయగా, మహిళా కార్మికులు సైతం రాత్రి సమయాల్లో కూడా దళాలుగా ఏర్పడి, గస్తీ నిర్వహించి పోటీ కార్మికులను అడుకోవడం జరిగింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపింది. ఈ సందర్భంగా కార్మికులు కొన్ని జీవోలు సాధించుకున్నారు. మరికొన్ని డిమాండ్స్ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.




కె. పెంచల నరసయ్య
ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి



కార్మికుల కష్టానికి ఫలితం దక్కిన రోజు..
ప్రపంచ కార్మికులలో స్ఫూర్తిని రగిలించిన రోజు..
కార్మికుల పండుగరోజు...
"మేడే" శుభాకాంక్షలు
ఆశయాలను పరిమితం చేసుకోకూడదు.. ఉన్నత లక్ష్యాల సాధనకు అంకితభావం కావాలి. - కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారు
నెల్లూరు టౌన్ పండ్ల మార్కెట్ లోడింగ్
మరియు అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్
సి.ఐ.టి.యు. అనుబంధ సంస్థ - రి.నెం.2218, చిన్నబజార్, నెల్లూరు.


శ్రీ వెంకటరమణ ఆర్కేడ్
ఎ.టి.అగ్రహారం, ట్రంక్ రోడ్డు - నెల్లూరు - 524001.
మా ఖాతాదారులకు మిత్రులకు
ప్రజలకు మరియు కార్మిక సోదరులకు
మేడే శుభాకాంక్షలు
సేల్స్ & సర్వీస్
గిఫ్ట్ ఆర్టికల్స్
మా ప్రత్యేకత
సెల్: 9393779934, 9393571663
సర్వీస్: 9441649147


మేడే శుభాకాంక్షలు
HAPPY MAY DAY
చల్లనయ్య మన సుందరయ్యకు విప్లవ జోహార్లు
ప్రపంచకార్మికులారా ఏకంకండి..పోరాడితే పోయేదేమీలేదు..
బానిస సంకెళ్ళు తప్ప.. జయించడానికి ప్రపంచం ఉంది..
కార్మికులకు, కర్షకులకు మేడే శుభాకాంక్షలు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI (M)
11 వ డివిజన్, ఎన్టీఆర్ నగర్, 1, 2వ శాఖలు
మరియు ప్రజా సంఘాలు, నెల్లూరు నగరం


మేడే శుభాకాంక్షలు
ప్రపంచకార్మికులారా ఏకంకండి..
పోరాడితే పోయేదేమీలేదు..
బానిస సంకెళ్ళు తప్ప..
జయించడానికి ప్రపంచం ఉంది..
కార్మికులకు, కర్షకులకు
మేడే శుభాకాంక్షలు
దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య కు విప్లవ జోహార్లు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI (M)
నెల్లూరు రూరల్ మండల కమిటీ


మేడే శుభాకాంక్షలు
May Day
పగలనక, రాత్రనక చెమటను చిందించి
తమ కష్టంతో దేశ ఆర్థిక వ్యవస్థకు
వెన్నుదన్నుగా నిలుస్తున్న కార్మికులకు, కర్షకులకు
ప్రపంచ కార్మికుల దీక్షాదినం
మేడే శుభాకాంక్షలు
చల్లనయ్య మన సుందరయ్య కు విప్లవ జోహార్లు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI (M)
53, 54వ డివిజన్ శాఖలు మరియు ప్రజా సంఘాలు
వెంకటేశ్వరపురం, నెల్లూరు సిటీ.


మేడే శుభాకాంక్షలు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI(M)
17 వ డివిజన్ శాఖ, నెల్లూరు రూరల్.


మేడే శుభాకాంక్షలు
కార్మికులకు, కర్షకులకు
ప్రజలకు, ప్రపంచ కార్మికుల దీక్షాదినం
మేడే శుభాకాంక్షలు
1 MAY HAPPY LABOUR DAY
కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారి జయంతి సందర్భంగా విప్లవజోహార్లు...
నందిపాటి మాలకొండయ్య
36వ డివిజన్, సిపిఎం కార్యదర్శి
బొల్లినేని సెంటర్
ఎస్.కె.ఖలీల్
32వ డివిజన్, సిపిఎం కార్యదర్శి
డైకస్ రోడ్ సెంటర్
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI(M)
32, 36 వ డివిజన్ శాఖలు, నెల్లూరు రూరల్.


కార్మికదినోత్సవ శుభాకాంక్షలు
మేడే శుభాకాంక్షలు
ఆర్.వి.ఆర్.
37వ డివిజన్, సిపిఎం కార్యదర్శి
క్రాంతినగర్ సెంటర్
వై.ఈశ్వరయ్య
38వ డివిజన్, సిపిఎం కార్యదర్శి
టెక్కేమిట్ట సెంటర్
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI(M)
37, 38 వ డివిజన్ శాఖలు, నెల్లూరు రూరల్.


మేడే శుభాకాంక్షలు
May Day
పగలనక, రాత్రనక చెమటను చిందించి
తమ కష్టంతో దేశ ఆర్థిక వ్యవస్థకు
వెన్నుదన్నుగా నిలుస్తున్న కార్మికులకు, కర్షకులకు
ప్రపంచ కార్మికుల దీక్షాదినం
మేడే శుభాకాంక్షలు
చల్లనయ్య మన సుందరయ్య కు విప్లవ జోహార్లు
భవన నిర్మాణ కార్మిక సంఘం
CITU అనుబంధం
నెల్లూరు జిల్లా, నగరం, రూరల్ కమిటీలు.


మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికుల దినోత్సవం
మేడే శుభాకాంక్షలు
ఆశయాలను పరిమితం చేసుకోకూడదు..
ఉన్నత లక్ష్యాల సాధనకు అంకితభావం కావాలి...
- కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారు
A.P. మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్
రి.నెం. హెచ్-46 (సి.ఐ.టి.యు. అనుబంధం.)
ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు రూరల్ కమిటీ.


మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
మా ప్రియతమ MLA I.N.R. గారితో..
చిట్టేల యానాదయ్య - చిట్టేల వెంకటకృష్ణ
టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు - టీడీపీ బూత్ ఏజెంట్
చినలాటరపి గ్రామం- గుడ్లూరు మండలం


మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
వై.వెంకటేశ్వర్ల రావు
ఎంపిడిఓ, గుడ్లూరు.
గుండెమడుగుల సుశీలమ్మ
అక్కిలిగుంట సతీష్
జలదంకి సుల్తాన్‌బాబు
గద్దె నరసింహా
పారిశుధ్య కార్మికులు - గుడ్లూరు మండలం

ఉపాధి కల్పిస్తున్నాం:

- గద్దె పెంచలరావు

ప్రొప్రెయిటర్ పిజియన్ రైస్ ఇండస్ట్రీస్

ప్రజాశక్తి-సంగం

సంగం మండలం కొరిమెర్ల గ్రామంలో పిజియన్ రైస్ ఇండస్ట్రీని గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించామని ఆ సంస్థ ప్రొప్రయిటర్ గద్దె పెంచలరావు చెప్పారు .మా సంస్థలో 13 మంది నెల జీతాలకు మరో 50 మంది డైలీ వేతనాలతో పనిచేస్తున్నారని చెప్పారు. మా సంస్థ ప్రారంభించడం వల్ల సుమారుగా 60 మందికి ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. రైతుల దగ్గర నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆ ధాన్యాన్ని ప్రభుత్వ విభాగాలకు సప్లై చేస్తున్నామని చెప్పారు. మా సంస్థ ద్వారా సంవత్సరానికి 25 వేల పుట్ల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ సహకారంతో రాబోయే కాలంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.



మెట్టప్రాంత రైతుల ఆశాజ్యోతి పువ్వాడి రాధాక్రిష్ణ కోల్డ్ స్టోరేజీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఉదయగిరి నియోజకవర్గంలో వరికుంటపాడు మండలం కనియంపాడు గ్రామం నేషనల్ హైవే - 565కు దగ్గరలో పువ్వాడి రాధాక్రిష్ణ కోల్డ్ స్టోరేజ్ కలదు. కనిగిరి, ఉదయగిరి రెండు మెట్టప్రాంత నియోజకవర్గాల రైతులు ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీని నిర్మించి మెట్టప్రాంత రైతుల వాణిజ్య పంటలకు గిట్టుబాటు రేటు వచ్చేదాకా నిలువ చేసుకునే వసతిని ఏర్పాటు చేశారు. ఈ కోల్డ్ స్టోరేజీనందు కందులు, శనగలు, మిరప, మినుము, పొగాకు. ఇతర వాణిజ్య పంటలును ఈ మెట్ట ప్రాంత రైతులు నిలువ చేస్తున్నారు. ఈ అవకాశాన్ని మెట్ట ప్రాంత రైతులందరూ వినియోగించుకోవాలని పువ్వాడి రాధాక్రిష్ణ కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం అయినటువంటి పువ్వాడి బ్రదర్స్ తెలిపారు.

పత్రికా రంగం - సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుంద˘రయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదక వర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించు కున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్స వం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్ధ్వంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.

సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షి స్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమ కూర్చవద్దనీ, తెలంగాణా పోరాటం లో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు. సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు.



వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహమాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించే వారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు-అనుభవాలు'లో పేర్కొన్నారు.

త్యాగశీలతకు మారుపేరు సుందరయ్య

నేడు సుందరయ్య జయంతి సందర్భంగా..



పుచ్చలపల్లి సుందరయ్య బాగా కలవారింట పుట్టారు. గొప్ప నాయకునికి ఉండవలసిన త్యాగశీలత, నిరాడంబరత్వం, తాను నమ్మిన విషయాలను నిష్టగా భల్లూకపట్టుతో అనుసరించడం ఆయనకు చిన్ననాడే అలవడ్డాయి. ఏది చేసినా నిష్టగా, తపస్త్రీవ్రతంగా చేయడం ఆయనకు అలవాటైపోయింది. ఈ గుణం పధ్నాలుగో ఏటనే రాజకీయాల్లో ప్రవేశించి, 'సోదర సమితి'ని స్థాపించినప్పుడు పొటమరించి, అన్నవరం ఆశ్రమంలో చిగురించి, సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో విరిసి, బోర్‌స్టల్ స్కూలు శిక్ష అనుభవంతో మరింత విస్తరించి ఆయనను ఒక మహానాయకునిగా తీర్చిదిద్దింది.

సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడులో 1913 మే 1న ఓ ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. బాల్యంలోనే వివేకానంద, రామతీర్థుల బోధనలను ఆకళింపు చేసుకున్నారు. గాంధీజీ దేశసేవా దీక్షతో ఉత్తేజితులయ్యారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, కొమర్రాజు లక్ష్మణరావు వంటి ఆంధ్ర మహాపురుషుల సాహితీ వికాసంతోనూ, సాంఘిక చైతన్యంతోనూ ఆంధ్రాభిమానాన్ని పెంపొందించుకున్నారు. తన 14వ ఏటనే మద్రాసులో అఖిల భారత కాంగ్రెస్ మహాసభను సందర్శించారు. సైమన్ కమిషన్‌ను బహిష్కరిస్తూ జరిగిన హర్తాళ్‌లోనూ, ప్రదర్శనలోనూ పాల్గొన్నారు. 1930లో మద్రాసు లయోలా కళాశాలలో ఇంటర్ చదువుతూ తోటి విద్యార్థులతో కలిసి 'సోదర సమితి' స్థాపించారు. దేశాభిమానాన్ని పెంపొందించడం, రాజకీయాలను అవగాహన చేసుకోవడం, ఆదివారాల్లో ఖద్దరు అమ్మడం, కసరత్తు చేయడం, సాంఘిక దురాచారాలను రూపుమాపడం, సెలవుల్లో తమ గ్రామాల్లో రైతు కూలీలను విజ్ఞానవంతులుగా చేయడానికి కృషి, సేవ చేయడం 'సోదర సమితి' లక్ష్యాలు. సుందరయ్య ఓ వేమన జయంతినాడు గ్రామంలో సవర్ణ హిందువులకూ, హరిజనులకూ కలిపి భోజనం ఏర్పాట్లు చేశారు. గ్రామంలోని ధనికరైతులూ, సనాతనులూ ఇది జరగడానికి వీల్లేదనీ దౌర్జన్యానికి తలపడ్డారు. గాంధీ పంథాలో ఆనాడు విశ్వాసమున్న సుందరయ్య వారి హృదయాల్లో పరివర్తన తీసుకొచ్చేందుకు రెండురోజులపాటు నిరశన దీక్ష చేశారు.

1930 ఏప్రిల్లో గాంధీజీ పిలుపునందుకొని పూర్తిగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనాలనే సంకల్పంతో కళాశాల చదువుకు స్వస్తి చెప్పదలిచారు. తల్లికీ, అన్నకూ కాలేజీ వదిలిపెడుతున్నానని ఉత్తరం రాసి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఉన్న సత్యాగ్రహ శిబిరంలో చేరారు. అక్కడాయన.. తన నిరంతర కృషికి నిరాడంబరమైన, నిర్మాణాత్మకమైన జీవితానికి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. తరువాత ఆయనక్కడుండగానే ప్రభుత్వం అరెస్టు చేసి రెండేళ్ల శిక్ష విధించింది. బాలుడవడంతో ఆయనను తంజావూరులోని బోర్‌స్టల్ స్కూలుకు పంపించారు. అక్కడ రాజకీయ ఖైదీలనుభవిస్తున్న దుర్భర పరిస్థితులకు అసమ్మతిగా జరిగిన ఆందోళనకు నాయకత్వం వహించి రెండుసార్లు నిరసన వ్రతాలను నిర్వహించారు.

1933లో హరిజనోద్యమ సందర్భంగా గాంధీజీ ఆంధ్రదేశ సంచారం చేసినప్పుడు కాంగ్రెస్ వలంటీర్ సంస్థకు ఉప అధికారిగా పనిచేశారు. శాసనోల్లంఘనోద్యమం విఫలం కావడంతో ఆయన అనేకమంది యువకులతోపాటు దేశ స్వాతంత్ర్య సాధనకు ఇతర మార్గాల గురించి ఆలోచించసాగారు. బలప్రయోగంతో మాత్రమే బ్రిటీషు వారిని పారదోలగలమనే ఆలోచనలోకి వచ్చి టెర్రరిస్టులతో సంబంధాలను పెట్టుకోవడం ప్రారంభించారు. బెంగుళూరులో ఉన్నప్పుడు మార్క్సిస్టు సాహిత్యాన్నీ రష్యా విప్లవానికి సంబంధించిన పుస్తకాలనూ అధ్యయనం చేశారు. ఈ పరిస్థితుల్లో ఆయనకు దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని నెలకొల్పడానికి ఉత్తరాది నుంచి పంపబడిన అమీర్ హైదర్‌ఖాన్‌తో సంబంధం ఏర్పడింది. దానితో సుందరయ్య తన తోటి సహచరులకూ, కాంగ్రెస్‌లోని విప్లవ భావాలుగల యువకులకూ టెర్రరిస్టు ఉద్యమంతో ఉపయోగం లేదని వివరించి వారినందరినీ కమ్యూనిస్టు పార్టీవైపు తిప్పడం ప్రారంభించారు.

1934లో ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. పార్టీని నిర్మిస్తూనే ఆయన కాంగ్రెస్ కార్యకలాపాల్లో కూడా చురుగ్గా పాల్గొంటూ ఉండేవారు. అదేఏడు ఆయన పిసిసి సభ్యుడుగానూ, ఎఐసిసి సభ్యుడుగానూ ఎన్నుకోబడ్డారు. ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీకి చాలాకాలంపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఒక్క ఆంధ్రలోనేగాక తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కూడా కమ్యూనిస్టు పార్టీని స్థాపించే బాధ్యత సుందరయ్యకు అప్పగించారు. కేరళలో ఆనాడు కాంగ్రెస్‌లో అతివాదులుగా పనిచేస్తున్న కృష్ణపిళ్లే, నంబూద్రిపాద్ మొదలగువారితోనూ, తమిళనాడులో పి.రామమూర్తి ప్రభృతులతోనూ సంబంధాలు పెట్టుకొని వారిని కమ్యూనిస్టు పార్టీ వైపుకు ఆకర్షించేట్టు చేయగలిగారు. వారి సహాయంతో ఆ రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. సుందరయ్య తల్లిదండ్రుల ఆస్తిలో తన వాటాకు వచ్చిన యావదాస్తినీ తెగనమ్మి, ప్రజా ఉద్యమ నిర్మాణానికి ఖర్చు పెట్టి ఆంధ్రదేశంలో మహోన్నతమైన త్యాగ సంప్రదాయాన్ని నెలకొల్పారు. స్వంత ఆస్తి అంటూ ఏమీ లేకుండా చేసుకొని విప్లవ ప్రజా ఉద్యమానికి సంపూర్ణంగా తన జీవితాన్ని అంకితం చేశారు.

తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న ఆంధ్ర మహాసభ నాయకులతో అంతకుముందేగల సంబంధాలను మరింత దృఢపరుచుకొని అక్కడ నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించినవారిలో సుందరయ్య ఒకరు. యావదాంధ్రదేశం ఒకే ప్రభుత్వం కింద ఉండాల్సిన ఆవశ్యకతను ప్రబోధించుతూ మొట్టమొదటి సారిగా కమ్యూనిస్టు పార్టీ తరఫున 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అనే పుస్తకాన్ని తెలుగులోనూ, ఆంగ్లంలోనూ ప్రచురించి విశాలాంధ్ర నినాదాన్ని నినాదాన్ని ఆంధ్ర ప్రజల్లోనేగాక యావద్భారతంలోనూ ప్రచారం కావడానికి తోడ్పడ్డారు. ఆ గ్రంథమే ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పునాది వేసిందంటే అతిశయోక్తికాదని 'ఆంధ్రపత్రిక' తెలుగు వెలుగు శీర్షికన సుందరయ్య గురించి ప్రస్తావించింది.

తెలంగాణా ప్రాంతంలో ఆంధ్ర మహాసభ నాయకత్వాన నైజాం నవాబుకు, నిరంకుశ, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగానూ తిరుగుబాటు ప్రారంభమైంది. అదే సందర్భంలో కోస్తా ఆంధ్రప్రాంతంలో కూడా పీడిత ప్రజలు తమ హక్కులకై ప్రత్యక్ష పోరాటాలకు నానాటికీ తయారవుతున్నారు. ఈ పరిస్థితుల్లో మద్రాసులో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్సు జారీ చేసి కమ్యూనిస్టులను పట్టుకొని డిటెయిన్ చేయడం ప్రారంభించింది. దానితో సుందరయ్య అజ్ఞాతవాసంలోకి వెళ్లాల్సి వచ్చింది. ఈ కాలంలో ఆయన చారిత్రాత్మక వీర తెలంగాణా సాయుధ విప్లవ పోరాటానికి నేతృత్వం వహించారు. 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి జరిగిన మొదటి సాధారణ ఎన్నికల్లో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ పెద్ద పార్టీగా ఎన్నికైంది. అయితే మద్రాసు రాష్ట్ర పరిధిలోని తమిళ ప్రాంతంలోనూ, మరట్వాడా, కర్నాటక ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు హెచ్చుగా స్థానాలు రావడంతో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. రహస్యంగా ఉండగానే సుందరయ్య రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1952లో ఉభయ సభల్లో కాంగ్రెస్ తరువాత కమ్యూనిస్టు పార్టీకే హెచ్చు సీట్లు రావడంతో దానికి ప్రధాన ప్రతిపక్ష హోదా లభించింది. కమ్యూనిస్టు పార్టీ పక్షాన సుందరయ్య పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పార్లమెంట్‌లో వచ్చే ప్రతి సమస్యపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి అన్ని చర్చల్లోనూ ఆయన పాల్గొంటూ ఉండేవారు. పార్లమెంటరీ వ్యవహారాలనేగాక, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడుగా ఆయన కేంద్రంలో ఇతర బాధ్యతలు కూడా చూసేవారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడుగా సుందరయ్య తన నిరంతర కృషి ద్వారా నిర్మాణాత్మకమైన సూచనల ద్వారా నిశితమైన విమర్శల ద్వారా అందరి అభిమానాన్నీ గౌరవాన్నీ చూరగొన్నారు.

1955లో ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రివర్గం పడిపోయి మధ్యంతర ఎన్నికలు జరిగినప్పుడు సుందరయ్య గన్నవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎన్నికయ్యారు. దానితో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి తిరిగి ఆంధ్ర రాజకీయాల్లో ప్రధానంగా పనిచేయనారంభించారు. ఆంధ్ర రాష్ట్ర శాసనసభలోనూ, తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోనూ సుందరయ్య ప్రతిపక్ష నాయకుడుగా ఉండి ఆ స్థానానికి ఒక విశిష్టతను చేకూర్చారు. అంతకుముందు ఎప్పుడూ పాలక వర్గ పార్టీ ముఖ్యునికే ఇవ్వబడే పబ్లిక్ అకౌంట్ కమిటీ (పిఏసి) అధ్యక్ష పదవిని మొట్టమొదటసారిగా ప్రతిపక్ష నాయకుడికి ఇచ్చి ఆంధ్ర శాసనసభ సుందరయ్యను గౌరవించింది.

విప్లవోద్యమం, పార్టీ నిర్మాణ కార్యక్రమం, పార్టీ-ప్రజాసంఘాల కార్యకలాపాలు, పార్లమెంటరీ రంగం ఏదైనా కానీయండి దేనిలోనైనా సంపూర్ణంగా లీనమై కృషి చేయడం.. ఇతరులకంటే మిన్నగా ఆదర్శప్రాయంగా కృషి చేయడం సుందరయ్యలోని ప్రత్యేకత. ఆయన పరిశ్రమశీలత వల్ల ఏ విషయమైనా వివిధ దృక్పథాలతో క్షుణ్ణంగా చదివి, ఆకళింపు చేసుకొని ప్రతివాదులతో పోరుకు ఆయన తలపడతారు. ఒకసారి పార్లమెంట్‌లో క్రిమినల్ లా సవరణ బిల్లు చర్చకు వచ్చింది. న్యాయ శాస్త్రానికి సంబంధించి క్లిష్టమైన క్లాజులతో నిండి ఉండే ఇలాంటి బిల్లుపై చర్చలో న్యాయవాద సభ్యులు మాత్రమే మామాలుగా పాల్గొనడం కద్దు. అలాంటిది సుందరయ్య ఒక రాత్రంతా కూర్చొని బిల్లును సమగ్రంగా అధ్యయనం చేసి అవగాహన చేసుకొని బిల్లుకు ప్రతిపాదించవలసిన సవరణలను తయారు చేసుకొని మరుసటి రోజు చర్చల్లో న్యాయవాద సభ్యులకంటే బాగా మాట్లాడగలిగారు. ఆయన పరిశ్రమకూ, దీక్షకూ తోటి సభ్యులు ఆశ్చర్యపోయారు. ఓ మారెవరో 'నీకు రాజకీయాలంటే తెలుసునేమోగానీ ఆంధ్ర సాహిత్యం సంగతి ఏమి తెలుసు?' అని అధిక్షేపించారట. ఆనాటికుండే ఆయన నన్నయ మొదలు నేటి ఆధునిక కవులుదాకా రాసిన ప్రధాన గ్రంథాలను పుక్కిటబట్టి అర్థంకాని వాటిని పండితుల వద్ద తెలుసుకొని 'ఇక భయంలేదు' అని గుండెమీద చేయివేసుకున్నారట. అందుకు తార్కాణంగా ఆయనవద్ద ఆంధ్ర సాహిత్యానికి సంబంధించిన పెద్ద గ్రంథాలయమే ఉండేది.

భారత కమ్యూనిస్టు పార్టీలో పొడసూపిన రివిజనిస్టులతో తెగ తెంపులు చేసుకొని 1964లో కలకత్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)ని పునర్నిర్మించారు. ఆ మహాసభలోనే సుంద రయ్య పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తిరిగి ఆయన దేశవ్యాపితంగా పార్టీని పునర్నిర్మించడంలో నిమగ్నమయ్యారు. 1967 ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన ఐక్య సంఘటనా ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కేరళలో ఇంఎంఎస్ నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిగా ఉండగా.. పశ్చిమబెంగాల్‌లో జ్యోతిబసు ఉపముఖ్యమంత్రిగా చేశారు.

ఆ మంత్రివర్గాలు పనిచేస్తున్న కాలంలోనే పార్టీలో తీవ్రవాద పోకడలు ఉత్పన్నమైనాయి. రష్యా-చైనా మధ్య ఏర్పడిన వివిదాలతో ఈ పోకడలు మరింత ఉధృతం కావడంతో పార్టీలో అతివాద దుందుడుకు పెడధోరణి ప్రమాదమేర్పడింది. ఈ ఆటుపోట్లనుంచీ కూడా పార్టీని నిలబెట్టుకోవాల్సివచ్చింది.

తన జీవిత చరమాంకంలో కేంద్ర బాధ్యతలను వదులుకొని రాష్ట్రంలో పార్టీ బాధ్యతలు స్వీకరించారు. ఆనాటికి రాష్ట్రంలో వందలాది మంది యువకులను నక్సలైట్ల పేర అమానుషంగా కాల్చి చంపించిన జలగం వెంగళరావు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పౌరహక్కుల ఉద్యమాన్ని నిర్మించారు. పౌరహక్కులతోపాటు ప్రజాతంత్ర హక్కుల సంరక్షణకు దేశ ప్రజల దృష్టి మళ్లించడానికి శాయశక్తులా కృషి చేశారు. భార్గవ కమిషన్ ముందు వెంగళరావు ప్రభుత్వం జరిపించిన అమానుష హత్యలు రుజువు చేయించడానికి ఆయన తీవ్రంగా కృషి చేశారు. ప్రజా సమస్యలపై 1980 ప్రాంతాల్లో అన్ని పార్టీలనూ కూడగట్టి అఖిలపక్ష ఉద్యమాలకు అంకురార్పణ చేశారు. చారిత్రాత్మక సిపిఎం 11వ మహాసభను విజయవాడలో జయప్రదంగా నిర్వహించడానికీ, కృష్ణానదీ గర్భంలో బ్రహ్మాండమైన సభ జరపడానికీ నిర్విరామంగా కృషి చేశారు. విప్లవ ప్రజా నాయకుడు, విరామమెరుగని నిష్కలంక ప్రజాసేవకుడు, ఉత్తమ శ్రేణి దేవభక్తుడయిన సుందరయ్య 1985 మే 19న కన్నుమూశారు. ◆




హైదరాబాద్ సుందరయ్య మ్యూజియంలో భద్రపరిచిన కామ్రేడ్ సుందరయ్య ఉపయోగించిన వస్తువుల్లో కొన్ని..

నిరంతర పోరాట స్ఫూర్తి మేడే


ప్రజాశక్తి-నెల్లూరు

శ్రామిక ప్రజల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం మేడే.ప్రపంచంలో కమ్యూనిస్టు పరిపాలనలో ఉండే దేశాల్లోనే కాక పెట్టుబడి దారి దేశాలన్నిటిలోనూ పెద్ద ఎత్తున శ్రామిక జనులు కార్మిక వర్గం పెద్ద ఎత్తున స్ఫూర్తివంతంగా ప్రతినభూనే రోజే మేడే. మే 1వ తేదీన ప్రపంచంలోనీ అన్ని నగరాలు, పట్టణాలు ఇంకా కార్మిక వాడలు పరిశ్రమల వద్ద ఎర్ర చొక్కాలు ధరించి పెద్ద ఎత్తున కార్మికులు ప్రదర్శనలో పాల్గొని తమ హక్కుల సాధనకై ప్రతిన భూనుతారు. అనేక దేశాలు ఆరోజు సెలవు దినంగా ప్రకటించాయి. చరిత్రలోకి వెళితే 1886 మే 1 నుంచి 8 వ తారీకు వరకు అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు పరిశ్రమలలో 18 గంటలు పని విధానానికి తమ దుర్భర పరిస్థితులకు వ్యతిరేకంగా 8 గంటల పని అమలు చేయాలని అనేక రకాల పరిశ్రమలలోని వేలాదిమంది కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలు, ప్రదర్శనలు చేసి హక్కుల సాధనకై గళమెత్తారు. దీనిని సహించలేని పారిశ్రామిక పెట్టుబడిదారులు అమెరికా ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని అణచివేసేందుకు పెద్ద ఎత్తున నిర్బంధం కొనసాగించింది. పోలీసుల కాల్పులు జరపగా 8 మంది కార్మికులు చనిపోయారు. గాయపడ్డ ఒక కార్మికుడు తన చొక్కాను రక్తంతో తడిపి ఇదే మా జెండా అని చాటాడు. ఆ విధంగా ఎర్రజెండా కార్మిక వర్గ జెండాగా మారింది. పెట్టుబడి మొత్తంగా ఈ పెట్టుబడి దారి వ్యవస్థనే అంతం చేసి శ్రమ దోపిడీ నుండి శాశ్వతంగా విముక్తి కావాలన్నా తమ అంతిమ లక్ష్యాన్ని పునరుద్ఘాటించే రోజు ఇది ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని ఆనాడు కాల్ మార్క్స్ యాంగిల్సులు పిలుపునిచ్చారు. ఆ పిలుపుకు అనుగుణంగానే దేశ దేశాల్లో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయి మాత్రమే అక్టోబరు విప్లవం ఫలితంగా తొలి సోషలిస్టు సమాజం కూడా ఏర్పడింది. ఆ తర్వాత అనేక దేశాలలో సోషలిస్టు విప్లవాలు జాతీయ విముక్తి పోరాటాలు విజయవంతం అయినాయి కానీ ఇటీవల కాలంలో సోషలిజానికి తీవ్రమైన ఎదురు దెబ్బలు తగిలాయి నేడు ప్రపంచీకరణ పేరుతో సామ్రాజ్యవాదం తన దోపిడీని తీవ్రతను చేసింది కార్మికుల ఇతర శ్రామికుల హక్కులపై ఉక్కు పాదాన్ని మోపుతున్నది. కార్యకర్తలు తమ దేశంలో తాము హక్కుల కోసం పోరాటం చేయడమే కాకుండా మొత్తం ప్రపంచ వ్యాపితంగా సమన్వయం చేసుకున్నప్పుడు మాత్రమే అవి విజయవంతం అయ్యే పరిస్థితి నేడు మన ముందున్నది. అందుచేతనే శ్రామిక వర్గ అంతర్జాతీయతకు ప్రాధాన్యత మరింత హెచ్చింది ఆ నేపథ్యంలో మే డే ఆవిర్భావం గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. పారిశ్రామిక విప్లవం హెడ్డింగు మానవజాతి చరిత్రలో 18వ శతాబ్దం అంతకు పూర్వం కంటే అత్యంత అభివృద్ధి చెందిన శతాబ్దంగా గణతికెక్కినది. ఆ శతాబ్దంలోనే ఇంగ్లాండ్ మరికొన్ని యూరోపియన్ దేశాల్లో ఉత్పత్తి రంగంలో ఆవిరి యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా శీఘ్రంగా పారిశ్రామికీకరణ క్రమం ప్రారంభమైంది. 1776 మార్చిలో వాట్సన్ చే కనిపెట్టబడిన ఆవిరి యంత్రం ఇంగ్లాండులో ఒక బొగ్గు గనిలో మొదటిసారిగా ఉపయోగించబడింది. తర్వాత ఈ క్రమం అమెరికాలో కూడా తలెత్తింది. నెక్స్ పేరా బ్రిటన్ లో పారిశ్రామిక విప్లవం వల్ల 1820 నుండి 1844 నాటికి చేనేత కార్మికుల సంఖ్య రెండు లక్షల 40 వేల నుండి 60 వేలకు తగ్గింది అదే కాలంలో మరమగాల ఆపరేటర్లు పదివేల నుండి 15 వేలకు పెరిగారు. యూరప్ ఖండంలోనూ అమెరికాలోనూ 19వ శతాబ్దంలో సైన్సు టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందాయి. దాంతో వేల సంఖ్యలో కార్మికులు పనిచేసే భారీ పరిశ్రమలు తలెత్యాయి రైల్వేలు మోటారు కార్లు టెలిఫోన్ టెలిగ్రాఫ్ విద్యుత్ శక్తి వాడుకులేకి వచ్చాయి ఆ శతాబ్దంలో జర్మనీ పారిశ్రామిక రంగంలో జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తే ఆశ్చర్యం వేస్తుంది. గర్భిణీలో ఎస్ ఎన్ నగరంలోని గ్రూప్స్ ఫ్యాక్టరీలోనే కార్మికుల సంఖ్య 1845లో 22 మాత్రమే కానీ 19 85 నాటికి వారి సంఖ్య 45 వేలకు పెరిగింది. ఫ్రాన్స్ లో ఉత్పత్తి రంగాలలో 1839లో వాడుకలో ఉన్న ఆవిరి యంత్రాల సంఖ్య 2540 ఈ సంఖ్య 1847 నాటికి 4,583 కి పెరిగింది 19వ శతాబ్దపు ప్రథమార్ధభాగం నాటికి యూరప్ ఖండంలోనూ అమెరికాలోనూ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల సంఖ్య ఒక కోటికి పెరిగింది. దాంతో ఉత్పత్తి రంగంలో పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గం అనే రెండు ప్రత్యతి వర్గాలు తలెత్తాయి. ఈ వర్గాల మధ్య సంఘర్షణ అనివార్యం పెట్టుబడిదారులు శ్రామిక ప్రజల శ్రమశక్తిని క్రూరంగా దోచుకుంటూ ఉంటారు కనుక ఈ సంఘర్షణ తలెత్తింది. సమాజం నుండి దోపిడీదారులను తుడిచి పెట్టే వరకు ఈ వర్గ పోరాటం నిరంతరం కొనసాగుతుంది. నెక్స్ పేరా హెడ్డింగు బానిస చాకిరి పారిశ్రామిక విప్లవం ప్రారంభ దినాల్లో శ్రామికులు బానిసలు వలే శ్రమిస్తూ ఉండేవారు. పారిశ్రామికవేత్తలు అధిక లాభాలను పిండుకోవాలని ఆశతో అత్యధిక సంఖ్యలో ఆరు ఏడు సంవత్సరాల పిల్లల చేత మహిళల చేత ఫ్యాక్టరీలలో గనులలో పని చేయిస్తూ ఉండేవారు. బాల కార్మికులు గనులలో చీకటి సొరంగాలలో దుర్భర పరిస్థితులలో బొగ్గుబండను మోచేతుల పైన మోకాళ్ల పైన పాకుతూ లాగే వారు. ఇంగ్లాండులో అనాథ శరణాలయాల్లోని పిల్లలను శరణాలయా అధికారులు పశువులను విక్రయించినట్టుగా విక్రయించేవారు. బాల కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు యంత్రాల వద్ద నిలబడి పనిచేసేవారు. క్షణం కన్నుమూస్తే పసికందుల వీపులు కొరడా దెబ్బలచే చెట్ల కొట్టేవారు. ఆనాడు శ్రమజీవులపై పని భారమే కాక పని గంటల భారం కూడా అధికంగా ఉండేది. రోజుకు 16 గంటలు శ్రమించేవారు దారుణ విషయం ఏమంటే కొంతమంది పెట్టుబడిదారులు కార్మికుల రోజు 20 గంటలు కూడా పనిచేయిం చేవారు. అమెరికా సెలైట్ ఎల్పియాలో చెప్పులు కుట్టే కార్మికులు సమ్మె చేశారు. యజమానులు 20 గంటలు పని చేయించుకునేవారు నెక్స్ పేరా పారిశ్రామిక అధిపతులు శ్రమజీవులకు అతి తక్కువ జీతాలు ఇచ్చేవారు. ఆనాడు కార్మికులకు ఎట్టి భద్రత గాని సౌకర్యాలు గాని ఉండేవి కాదు. ఫ్యాక్టరీలో గాలి వెలుతురు మొదలైన సౌకర్యాలు మృగ్యం కార్మికులకు యంత్రాల నుండి రక్షణ ఉండేది కాదు. మొదట బ్రిటన్ లో ప్రారంభమైంది. దాంతో పరిశ్రమ అధిపతులు ప్రభుత్వ సహాయం కొరకు పరిగెత్తారు నిక్షప్తంగా దోపిడీకి గురవుతున్న కార్మికుల ప్రాణ రక్షణకు చెల్లించని ప్రభుత్వం వెంటనే యజమానుల ఆస్తి రక్షణకు పార్లమెంటును ఉపయోగించింది. యంత్రాలను విచ్ఛిన్నం చేసే వారికి మరణశిక్ష విధిస్తూ 1812లో చట్టం చేయబడింది నెక్స్ పేరా కానీ యంత్రాలను ధ్వంసం చేయడంలో అర్థం లేదని తమ బాధలకు దుస్థితికి ఫ్యాక్టరీ యజమానులే కారణం అని కార్మికులు గ్రహించారు. తానే దుస్థితి నుండి బయటపడటానికి సంఘటితంగా దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా పోరాటం స్వల్పడం ఒక్కటే ఏకైక మార్గమని అర్థం చేసుకున్నారు.దాంతో బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా శ్రామికు వర్గం పోరాట పతాకాన్ని ఎగరవేసింది.

కార్మిక సంఘాల నిర్మాణం అడగదొక్కబడిన కార్మిక వర్గం తమ హక్కుల సాధన కొరకు కృతనిత్యంతో పోరాటాలు జరపడానికి కార్మిక సంఘాల నిర్మాణానికి పూనుకుంది. 1764 1800 సంవత్సరాల మధ్య బ్రిటన్ లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం జరిగింది. తర్వాత యూరప్ ఖండంలో కార్మిక వర్గం చైతన్యంగా ఉన్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభమైంది. ట్రేడ్ యూనియన్ల సామాజిక శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు అధిక జీతాలు డిమాండ్ చేయడం కోసం ట్రేడ్ యూనియన్లు నిర్మించు కోవడం చట్టవిరుద్ధంగా ప్రకటించారు. వాటిని నిషేధించారు. సమ్మె చేసే హక్కును నిరంకశంగా నిషేధించారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమం అంతరించలేదు. తమ జీవన స్థితిని మెరుగు చేసుకునేందుకు కార్మికులకు గల మహత్తర ఆయుధం అది దానిని ఎవరు విచ్ఛిన్నం చేయలేరు.

పశు బలంతో కార్మిక వర్గ పోరాటాలను రక్తపుటేరులో ముంచిన కార్మిక వర్గం వెనుకంజ వేయలేదు. పని గంటల తగ్గింపు కోసం న్యాయమైన వేతనాల కొరకు ట్రేడ్ యూనియన్ల గుర్తింపు కోసం ప్రభుత్వపరంగా హక్కుల కొరకు కార్మిక వర్గం చైతన్యంతో పోరాటాలను కొనసాగించింది. ఈ పోరాట జ్వాలలు 19వ శతాబ్దం ప్రథమార్గంలో బ్రిటన్ ఫ్రాన్స్ జర్మనీ అమెరికా దేశాల్లోని దోపిడీ శక్తులను చుట్టుముట్టాయి జర్మనీలో విప్లవోద్యం 1848లో రగులు పొంది జర్మన్ కార్మిక వర్గం సాధించిన విజయాలు శాస్త్రీయ సోషలిస్టు సిద్ధాంతాన్ని తొలిసారిగా ప్రవచించిన మార్క్స్ ఫెడరిక్ యాంగిల్స్ ను ఎంతగానో ఉత్తేజ పరిచాయి. స్వభావికంగా ధనిక వర్గం చేత వెనక్కి నెట్టబడుతూ ఉండే శ్రామిక వర్గం ముందుకెళ్ళింది తన శక్తిని గుర్తించి పోరాడి విజయం సాధించింది. ం. పై కాలంలోనే అమెరికాలో అనేక నగరాల్లో కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించారు. దానిలో భాగమే 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని కొరకు మే 1 తారీఖున ఉద్యమం ప్రారంభం కావడం కార్మికులు అమరులవడం ఎర్రజెండా ఉద్భవించడం జరిగింది. ఈ పరిణామాలను అన్నిటిని మార్క్స్ చనిపోయే వరకు తర్వాత ఏంజెల్స్ చనిపోయే వరకు పరిశీలిస్తూ ఉండేవారు.

ఎనిమిది గంటల పని ఉద్యమంపై మార్క్స్ 1867 లో ప్రచురితమైన క్యాపిటల్ ప్రథమ సంపుటంలో పని దినం అన్న అధ్యాయంలో 8 గంటల పనిని గురించి మార్క్స్ ఇలా ప్రస్తావించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో బానిసత్వం ప్రభలంగా ఉన్నంతకాలం స్వతంత్ర కార్మిక ఉద్యమం స్తంభిస్తూ వచ్చింది నల్ల తోలున్న కార్మికుల్ని అణగదుకుతున్న చోట తెల్ల తోలున్న కార్మికులు తమకు తాముగా విముక్తి పొందజాలరు బానిసత్వం అంతం కావడంతో మంచి జీవితం ఆవిర్భవించింది అంతర్యుద్ధం ఫలితంగా రోజుకు ఎనిమిది గంటల పని అన్న ఆందోళన బయలుదేరింది. ఈ ఉద్యమం అట్లాంటిక్ నుంచి పసిఫిక్ వరకు న్యూ ఇంగ్లాండ్ నుంచి కాలిఫోర్నియా వరకు ఉరకలు వేసుకుంటూ వ్యాపించింది. నెక్స్ పేరా చారిత్రకమైన మేడే చికాగో కార్మిక వర్గం అమెరికన్ కార్మిక వర్గంలో ఒక భాగమే అయినా అక్కడి కార్మిక వర్గానికి ప్రత్యేకత ఉంది సమస్యల పరిష్కారానికి వారు పటిష్టమైన విప్లవ దక్పథం ఆలంబించేవారు ఆ నగరంలోని కార్మిక నాయకుడు కూడా ఎప్పుడు కార్మిక వర్గాన్ని విప్లవ మార్గాన నడిపిస్తూ ఉండేవారు అందుచేతనే చికాగోలో మే ఒకటో తేదీన సమ్మె తీవ్ర రూపం దాల్చింది ఆ విధంగా చికాగోలో మొదటగా 1886 మే 1న ప్రారంభమైన కార్మిక ఉద్యమం 8 గంటల పనికి నాంది పలికి అది ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారింది దీని చారి చారిత్రక ప్రాధాన్యత పై వివరాలు వల్ల మనకు తెలుస్తుంది ఆ పోరాటాలలో భాగంగానే భారతదేశంలో 1920లో ఏర్పడ్డ కమ్యూనిస్టు పార్టీ దేశంలో మొదట బాంబే కలకత్తా మద్రాసు లాహోర్ చండీగర్ మీరట్ కరాచీ దాకా కొచ్చిన్ అనేక ప్రాంతాలలో ప్రారంభ దశలో కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసి కార్మిక ఉద్యమాన్ని భారతదేశమంతటా వ్యాపింప చేశారు తర్వాత రైతాంగ సమస్యలపై పోరాటం చేసి కార్మిక కర్షక పోరాటాలను ముందుకు తీసుకెళ్లారు నెక్స్ పేరా మే డే ని అంతర్జాతీయ కరించడం ఈ పూర్వ రంగంలోనే మేడే నిర్వహణను అంతర్జాతీయ చేస్తూ ప్యారిస్ కాంగ్రెస్ తీర్మానం చేసింది ప్యారిస్ కాంగ్రెస్ చేసిన ఇతర తీర్మానాలను అమలు జరపాలని చట్టబద్ధంగా పని దినాన్ని ఎనిమిది గంటలకు తగ్గించాలని ప్రభుత్వాలను అన్ని నగరాలలోనూ ఒక మహత్తర అంతర్జాతీయ ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది మే డే పై ఫెడరిక్ ఏం గేల్స్ మొదటి మేడే ప్రదర్శనకు లండన్ కార్మికులు సాగించే ఏర్పాట్లు అన్నింటిలో ఏంగుల్స్ పాల్గొన్నారు. ఇప్పుడున్న కార్మిక హక్కులకు రక్షణ కూడా లేకుండా కార్మిక వర్గాన్ని అణచడానికి తమ దోపిడీని కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చింది. కోవిడ్ కాలంలో అకస్మాత్తుగా ఈ కోడ్లు ప్రత్యక్షమ య్యాయి. పార్లమెంట్లో నామమాత్రం చర్చ కూడా జరగలేదు బిజెపి కేంద్ర ప్రభుత్వ ఈ బిల్లులకు కాంగ్రెస్ టిడిపి వైఎస్ఆర్సిపిలు పూర్తి మద్దతునిచ్చాయి. ఈ లేబర్ కోడ్స్ భారతదేశ కార్మిక వర్గం బ్రిటిష్ కాలంలోనూ స్వతంత్రం అనంతరం సాధించుకున్న కార్మిక హక్కులను సంపూర్ణంగా ఎత్తివేసి కార్మికులను బానిసలుగా మార్చే విధానాన్ని అమలులోకి తెచ్చాయి. రానున్న కాలం కార్మికులకు మరింత దుర్భర జీవితాన్ని మిగిల్చే చట్టాలను బిజెపి తెచ్చింది. పాలకవర్గంలోని బిజెపి బడా కార్పొరేట్లు అంబానీ ఆదానీలకు దాసోహం అంటున్నది దీనితో దేశంలో సంఘటిత అసంఘటిత రంగంలోని కార్మికులకు సమ్మె చేసే హక్కు తమ జీతాల పెంపుకు పోరాడే హక్కులను పెన్షన్ పొంది హక్కులను పని భారాన్ని తగ్గించుకొని హక్కులను పర్మినెంట్ కార్మికులుగా ఉండే హక్కులను శాశ్వతంగా కోల్పోయే పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన దుర్మార్గ లేబర్ కోడ్స్ మన రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అంతకుముందు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తూ కార్మిక హక్కులను కాల రాస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి తమ హక్కుల సాధనకు ఈ మేడే సందర్భంగా పిడికి లి బిగించడమే కార్మికుల కు ఉన్న ఏకైక మార్గం అందుకు కార్మికులందరూ సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.




రచయిత చంద్ర రాజగోపాల్
సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు జిల్లా

రిటైర్డ్ ఉద్యోగులపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు

రిటైర్డ్ ఉద్యోగుల జీవన వృత్తి అయిన పెన్షన్ పై ప్రభుత్వాల నిర్లక్ష్యం చూపుతున్నాయి. నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేట్ సంస్థలతో పనిచేసి రిటైర్డ్ అయిన జిపిఎస్ 95 పెన్షనర్లు అందరూ సమిష్టిగా ఉద్యమించాలని మేడే పిలుపునిచ్చింది. జీవిత కాలంలో శరీరంలో శక్తి ఉన్నంతవరకు ఏళ్ల తరబడి సంస్థల కోసం ప్రజా సేవ కోసం శ్రమించిన ఉద్యోగులు జీవిత చర మాకంలో ప్రశాంతంగా జీవనం గడపడానికి పెన్షనే ఆధారం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చివరి నెల జీతంలో సగం పెన్షన్ గా ఇస్తారు. అతను మరణిస్తే అందులో సగం భార్యకు పెన్షన్ గా ఇస్తారు. ఈ విధానం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేట్ కంపెనీలో పని చేసే ఉద్యోగులు కార్మికులకు కూడా ఉండాలని సి.ఇ.పి.యు. ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాల ఫలితంగా 1995 సంవత్సరంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈపిఎస్ 95 స్కీం ప్రవేశపెట్టింది. దీని ప్రకారం కార్మికుల జీతం నుంచి రికవరీ చేసిన డబ్బుతో పెన్షన్ ఇస్తారు. ఇది అన్యాయమని ప్రభుత్వమే పెన్షన్ చెల్లించాలని కార్మిక సంఘాలు పోరాడిన కూడా దీనినే అమలు చేసింది. కార్మికులు రిటైర్డ్ అయితే రూ.500 లేక రూ.600 మాత్రమే పెన్షన్ వచ్చేది. కనీసం రూ.9000 పెన్షన్ ఇవ్వాలని ధరల పెరుగుదలకు అనుగుణంగా డీఏ ఇవ్వాలని, వైద్య సౌకర్యం కల్పించాలని కోరుతూ పెన్షనర్లు అనేక పోరాటాలు చేశారు.



వి.పి. నరసింహారెడ్డి

2014 సంవత్సరం నుండి కనీసం పెన్షన్ 1000 రూపాయలు మాత్రమే చేసి కేంద్రం చేతులు దులుపుకుంది. సామాజిక పెన్షన్ 4000 రూపాయలు ఇస్తున్న ఈ రోజుల్లో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు వెయ్యి రూపాయలు ఇవ్వడం న్యాయమా.? ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చారు. ఈపీఎస్ 95 స్కీం లో అధిక పెన్షన్ కోసం 6500 బేసిక్ ఉన్నప్పుడు దరఖాస్తు చేసుకుంటే పిఎఫ్ రికవరీ పెంచి అధిక పెన్షన్ ఇచ్చే విధానం ఉంది. ఆ విధానం తెలియక అప్పట్లో చేసుకొని వారు కోర్టును ఆశ్రయించిన ఫలితంగా సుప్రీంకోర్టు 2014 సంవత్సరం తరువాత సర్వీస్‌లో ఉన్న అందరూ అధిక పెన్షన్ కు అర్హులే అని తీర్పు ఇచ్చింది. ఇప్పుడు 2014 నుండి సర్వీస్ లో ఉన్న వాళ్లందరూ అధిక పెన్షన్ కోసం అప్లై చేసుకుంటున్నారు.క మూడు వేలు మాత్రమే పెన్షన్ వస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 10,000 రూపాయలు ఆదాయం లేనివారు పేదలని గుర్తించారు. కానీ ఆర్టీసీలో రిటైర్డ్ అయిన వారికి కనీసం జీవనం వృత్తి ఇవ్వాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వం ఉద్యోగులకు వేతనం సవరణ జరిగినప్పుడల్లా ఉద్యోగుల పెన్షన్ పెంచడం డిఎ ఇవ్వడం జరుగుతుంది. ఇటీవల కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారాం పెన్షన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టి పెన్షన్ పెరుగుదలకు అడ్డు కట్టువేసింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సభ్యులకు జీతభత్యాలు 24శాతం పెంచుకొని లక్షల్లో నెల నెలా అందుకుంటూ ఐదేళ్ల తర్వాత పెన్షన్ కూడా పాతిక వేలకు పైగా పొందుతూ ఉన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ కుదించుటకు తిరస్కరించుటకు కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్టును ఏర్పాటు చేసి కార్మిక హక్కులను నిర్వయం చేస్తుంది. ప్రభుత్వాల ఈ దుర్మార్కర్ చట్టాలకు వ్యతిరేకంగా పెన్షన్లు అందరూ పెన్షన్ బిక్ష కాదు హక్కు అని పెన్షన్ను పెంచుకునేందుకు ఉన్న పెన్షన్ కాపాడుకునేందుకు ప్రభుత్వం అంటే టైట్ ఉద్యోగులు ఈపీఎఫ్ 95 టీంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు కంపెనీలలోని రిటైర్డ్ ఉద్యోగులందరితో సర్వీసులో ఉన్న ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు కూడా కలిసి సంఘటితంగా పోరాడినందుకు మేడే సందర్భంగా ప్రతిన పునాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంఘం కోరుతుంది.



మేడే శుభాకాంక్షలు
UTF 50
1974-2024
Happy LABOUR Day
1st May
పగలనక, రాత్రనక చెమటను చిందించి
తమ కష్టంతో దేశ ఆర్థిక వ్యవస్థకు
వెన్నుదన్నుగా నిలుస్తున్న కార్మికులకు, కర్షకులకు
ప్రపంచ కార్మికుల దీక్షాదినం
మేడే శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
నెల్లూరు జిల్లా యు.టి.ఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.


శ్రీ జక్కా వెంకయ్య వినియోగ దారుల
పరస్పర సహకార సంఘం లిమిటెడ్
Regd. No: AMC/NLR/DCO/2021/5, Nellore
డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, అపోలో హాస్పిటల్
ఎదురుగా ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు -3
వివరముల సంప్రదించండి : 85209 13712
మేడే శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికుల దినోత్సవం
సందర్భంగా
కార్మికులకు, కర్షకులకు,
ఖాతాదారులకు, ప్రజలకు
మేడే శుభాకాంక్షలు
మా స్టోర్ ఏర్పాటుకు ప్రధాన ఉద్దేశ్యం. అటు రైతులకు, చిన్న ఉత్పత్తి దారులకు ఇటు వినియోగారులకు మధ్య వారధిగా పనిచేస్తూ పరస్పర ప్రయోజనం కలిగించండి.
నాణ్యమైన గింజలతో మర ఆడించి ఎటువంటి కల్తీలేని వేరుశెనగ నూనె, నువ్వుల నూనె, పప్పు, నూనె (తెల్ల నువ్వుల నూనె) వంటకు ఉపయోగించే కొబ్బరినూనెలు మాస్టోర్ నందు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల నుండి మంచి ఆదరణ పొందుతున్నాయి.
బి.పి.టి. రకం పాత బియ్యం (ముడి బియ్యం, సింగిల్ పాలిష్ బియ్యం) కల్తీ లేని కెమికల్స్ కలపని గోధుమ పిండి, రాగి పిండి, బియ్యం పిండి, కుంకుడు కాయ పొడి, శీకాకాయ పొడి, ఎండు మిరపకాయల కారం, పసుపు, అవాల పొడి, మిరియాల పొడి ధనియాలపొడి, సాంబారు పొడి, కరివేపాకు కారపు పొడి మా స్టోర్‌లో లభించును.
కేరళ నుంచి తెప్పించిన మసాలా దినుసులతో పాటు కెమికల్స్ కలపని బియ్యం, బెల్లం, ముడి కందిపప్పు దాదాపు 300 రకాల నిత్యావసర వస్తువులు మా స్టోర్‌లో అమ్మబడును.
మీరు మా స్టోర్‌ను ఒక్కసారి సందర్శించి
ఆదరించవలసినదిగా కోరుతున్నాము
మన స్టోర్ నందు డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు,
ఫోన్‌పే, గూగుల్ పే, sodexo కార్డు, Paytm
అంగీకరించబడును
నెల్లూరు నగరం, కోవూరు, పడుగుపాడులకు డోర్ డెలివరీ సదుపాయం కలదు


మేడే శుభాకాంక్షలు
Road King
Regd .No.10/60
The S.P.S.R Nellore District
Lorry Owners
Association
V.Chinna Reddy
President
98481 70775
P.L.Narayana
Secretary
98492 70138
Shaik Khadeer
Treasure
98487 30019
5/403, Rosireddy Buildings, Stone Housepet, Nellore-2
Phone: 0861-2322193 - Yard : 9246430553


మేడే
శుభాకాంక్షలు
కార్మికులందరూ సంఘటితం కావాలి.. తమ హక్కులను సాధించుకోవాలి..
కార్మికశక్తి ముందు ఏశక్తీ నిలువజాలదు. కార్మికులందరూ
సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ...
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలతో..
పులి మల్లికార్జున రావు గారు
జనసేన పార్టీ, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్
శ్రీ ఇంటూరి నాగేశ్వర రావు గారు
కందుకూరు శాసనసభ్యులు, నెల్లూరు జిల్లా
అక్కిలిగుంట పెద్దముని
టీడీపీ నాయకులు
అక్కిలిగుంట మునలయ్య
టీడీపీ నాయకులు
అక్కిలిగుంట మునేష్
టీడీపీ నాయకులు
పిల్లిపోగు మధుసూదన్
టీడీపీ నాయకులు
అక్కిలిగుంట చిన్నా
టీడీపీ నాయకులు
కొలకలూరి ఆమోసు
జనసేన నాయకులు
అక్కిలిగుంట రంగసాయి
జనసేన నాయకులు
అక్కిలిగుంట రమేష్
టీడీపీ నాయకులు
అక్కిలిగుంట ప్రకాశం
టీడీపీ నాయకులు
అక్కిలిగుంట అంకమ్మరావు
టీడీపీ నాయకులు
అడవిరాజుపాలెం గ్రామం - గుడ్లూరు (మం), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా


భారత స్వాతంత్రోద్యమ వీరులు..
మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతలు.. నిస్వార్థ ప్రజాసేవకులు...
సామ్రాజ్యవాద ప్రపంచీకరణ నశించాలి.. సోషలిజం వర్ధిల్లాలి..
కార్మికులకు, కర్షకులకు, ప్రజలకు,
ప్రపంచ కార్మికుల దీక్షాదినం
మేడే శుభాకాంక్షలు
కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్‌కోడ్స్ రద్దు చేయాలి..
పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి..
హమాలీ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలి..
హమాలీలను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం రూపొందించాలి...
మోడీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు
వ్యతిరేకంగా మే 20న జరిగే జాతీయ సమ్మెను
జయప్రదం చేయండి..
ది రైల్వే వ్యాగన్ లోడింగ్ అండ్
అన్‌లోడింగ్ వర్కర్స్ యూనియన్
రి.నెం: సి.538 (సి.ఐ.టి.యు అనుబంధం), పడుగుపాడు, నెల్లూరు


మేడే
శుభాకాంక్షలతో..
కార్మికులందరూ సంఘటితం కావాలి..
తమ హక్కులను సాధించుకోవాలి..
కార్మికశక్తి ముందు ఏశక్తీ నిలువజాలదు కార్మికులందరూ
సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ...
మేడే శుభాకాంక్షలు
SUBHAM DEVELOPERS
శుభమ్ డెవలపర్స్‌లో పెట్టుబడి ఖచ్చితమైన రాబడి
GUNTUR | ONGOLE | NELLORE | VIJAYAWADA
ROYAL PORT CITY @Ramayapatnam
ROYAL GREEN CITY @Throvagunta
URBAN CITY @Pernamitta
ROYAL CITY @Lam
HIGHWAY CITY @Timmapuram
CAPITAL ICON CITY @Amaravathi
CAPITAL GREEN CITY @Chavapadu
Head Office :
D.No. 6-14-29A, 2nd Floor
14/1 Arundelpet, Guntru.
Ph: 0861 - 4063514
Corporate Office : 7-330 (12a),
2nd Floor, Opp. Anjaneya Swamy Statue
South Nellore Bypass, Ongole.
Ph: 08592 - 295733, 98888 04848
Email: subhamdevelopers2107@gmail.com | Website : subhamdevelopers.in
SHAIK AZMATULLA
Chairman & Managing Director
SUBHAM DEVELOPERS